


నిష్పక్షపాతం కర్తవ్యం నిజమైన సత్యం

22ND ANNIVERSARY

నేటిధాత్రి ®

తెలుగు వార్త పత్రిక





గురువారం 04-06-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 60 రూ|| 6.00


# ఆడా వుంటా..ఈడా ఉంటా..అంటే

# చెల్లదు!




- అదిలోనే నయ వంచన చేశారు.
- 60 ఏళ్ళు అన్యాయం చేశారు.

## తెలంగాణ అంటే సినిమా డైలాగ్ కాదు పవన్ కళ్యాణ్ పిచ్చి ప్రేలాపనలు చోటుండదు

- చంద్రబాబు రెండు కళ్ల సిద్ధాంతమే చెల్లలేదు.
- సమైక్య వాదులకు తెలంగాణ లో చోటుండదు.
- పన్నెండేళ్లైనా అదే అక్కసు... పవన్ సమైక్య ముసుగు!
- విభజన తీరు మీద ఇంకా ఏడుపు!
- తెలంగాణది ప్రాంతీయ వాదమా!.. ఆంధ్రా ఏర్పాటుజాతీయ వాదమా!
- ఆనాడు చెన్నై కావాలంటే తమిళనాడు నుంచి తన్ని తరిమేశారు!
- కర్నూలు లో గుడారాలు వేసుకొని బతికారు!
- మెల్లిగా తెలంగాణ సోపతి కొచ్చారు!
- అమాయకపు తెలంగాణ నాయకులను నమ్మించారు.
- తెలంగాణ పదాన్నే అసెంబ్లీలో నిషేదించారు.
- తెలంగాణను సర్వ నాశనం చేశారు.
- హైదరాబాద్ లో పాగా వేశారు.. ఆస్తులు సంపాదించుకున్నారు.
- తెలంగాణ ఏర్పాటును తీవ్రంగా వ్యతిరేకించారు.
- హైదరాబాద్ ను కబలించాలని ఇంకా చూస్తున్నారు.
- అమరావతి కట్టుకోలేక, హైదరాబాద్ వదులుకోలేక రాజకీయం చేస్తున్నారు.

హైదరాబాద్, నేటిధాత్రి:

చరిత్ర తెలియదు. సమయం తెలియదు. సందర్భం తెలియదు. తెలంగాణ చరిత్ర అసలే తెలియదు. ప్రజల ఆలోచన తెలియదు. తెలంగాణ అంటే ఏమిటో తెలియదు. తెలంగాణ అంటే తెలుగు బాషలో ఒక పదం కాదు. నాలుగు కోట్ల ప్రజల ఆత్మగౌరవం. అరవై సంవత్సరాల పోరాటం. కొన్ని వందల మంది బలిదానం. కొన్ని వందల మంది పోలీసు బుల్లెట్లకు బలైన సందర్భం. తాము పుట్టిన నేల కోసం ప్రాణాలు అర్పించిన త్యాగం. భవిష్యత్తు తరాల కోసం పోరాటం చేసిన వీరుల విప్లవం. తొలి మలి దశల తెలంగాణ ఉద్యమాల స్వరూపం. తొలి దశలో ఆవేశం..మలి దశలో ఆలోచనతో తెలంగాణ సాధన వరకు కేసిఆర్ నేతృత్వంలోసాగిన వీర తెలంగాణ విజయం. తెలంగాణ అంటే ఆషామాషీగా వచ్చిన రాష్ట్రం కాదు. స్వపరిపాలనతో అరవై ఏళ్ల క్రితమే ఏర్పాటైన తెలంగాణ రాష్ట్రాన్ని , ఏపితో కలిపడంతో విధ్వంసమైంది. విశాల దృక్పధం లేని ఆంధ్రా నాయకులు చేతుల్లో నలిగిపోయింది. ఉక్కు పిడికిళ్లు లేచి తెలంగాణ తెచ్చుకున్నాయి. ఇదీ తెలంగాణ. పోరాటాల తెలంగాణ. అలాంటి తెలంగాణలో ఆడా, వుంటా..ఈడా వుంటా అని ఉచ్చులి మాటలు మాటలు మాట్లాడితే ప్రజలు తాట తీస్తారు. అది సినిమా వరకు మాత్రమే బాగుంటుంది. నటుడుగా రెండు రాష్ట్రాల్లో వుంటా అంటే ఎవరూ కాదనరు. కాని తెలంగాణ మీ అయ్య జాగీరా? అని పనికి రాని కూతలు కూస్తే పవన్ కల్యాణ్ తిక్కను,లెక్కను తేల్చేస్తారు. ఏదో అనుకుంటున్నట్లున్నాడు. తెలంగాణలో వున్నది కేవలం పవన్ కల్యాన్ సినిమా అభిమానులు మాత్రమే. పవన్ కల్యాన్ వ్యక్తిగత అభిమానం అనేది తెలంగాణలో వుండదు. హైదరాబాద్‌లో వున్న సెటిలర్ల యువత పవన్ వైపు మొగ్గుతారని కలలు కంటున్నారు. పవన్ కల్యాణ్ చాల తప్పు చేస్తున్నాడు. తెలంగాణ అంటే ఇష్టమంటూనే తన ఇష్టాను రీతిన మాట్లాడుతున్నారు. నాలుగు పుస్తకాలు ముందు పెట్టుకొని ఫోటోలకు ఫోజులిస్తే జ్ఞానం రాదు. చిన్నప్పుడు చదువు రాని పవన్, హీరో అయ్యాక పుస్తకాలు చదివి ప్రాపంచిక జ్ఞానం పొందానని చెప్పుకుంటే గొప్ప కాదు. పుస్తకాలు చదివినంత మాత్రాన బోధ పడినట్లు కాదు. విజ్ఞానం వచ్చినట్లు కాదు. ఒక వేళ వస్తే తెలంగాణ గొప్పతనమేమిటో తెలిసేది. తెలంగాణ అనేది ప్రాంతీయ వాదమా? మరి ఆంధ్రా వాదమేమిటి? జాతీయ వాదమా? స్వాతంత్ర్యం వచ్చిన కొద్ది రోజులకే ప్రత్యేక ఆంధ్రా కావాలని కోరుకున్నది ఎవరు? ఆంధ్రా నాయకులు కాదా? అప్పుడు జాతీయ వాదం ఎటుపోయింది? స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత తొలి, చివరి ఇండియన్ జనరల్ రాజాజీ మీద నోరు పారేసుకున్నది ఎవరు? ఆయనను వ్యక్తిగతంగా దూషించింది ఎవరు? తెలంగాణ నాయకులు, ఆంధ్రోడా అన్నందుకే అంత బాధ అనిపిస్తే, ఇండియన్ జనరల్ రాజాజీని నల్లకాకి అన్నప్పుడేమైంది. మద్రాసు రాష్ట్రంలో కలిసి వుండలేమంటే కదా? ఆంధ్రా ఏర్పాటైంది. అయినా చెన్నై కూడా కావాలని కోరింది ఎవరు? ఆంధ్రా నాయకులు కాదా? ఆఖరుకు తమిళనాడు చెందిన నాటి నాయకుడు రాజాజీ తన్ని ఆంధ్రా నాయకులను తన్ని తరిమేసింది నిజం కాదా? తిరుపతి ఇచ్చిన సంతృప్తి పడక, మద్రాసు కూడా కావాలంటే రాత్రికి రాత్రి వెళ్లగొడితే ఆంధ్రా నాయకులు కర్నూలు చేరుకోలేదా? ప్రభుత్వ ఏర్పాటుకు కనీసం భవనం కూడా లేకపోతే డేరాలు వేసుకొని పాలన సాగించలేదా? ఇదంతా చరిత్ర అనే సంగతి పవన్‌కు తెలియదా? ఇప్పుడు వచ్చిన ఆడ వుంటా, ఈడా వుంటా అని వెర్రి అభిమానుల ముందు పిచ్చి కూతలు కూసినంత మాత్రాన చెల్లుతుందా? చంద్రబాబు ఇలాగే రెండు కళ్ల సిద్దాంతం చెప్పి నవ్వుల పాలయ్యారు. ఆంధ్రా కన్నుతో తెలంగాణను కబలించాలని చూశాడు. దెబ్బతిన్నాడు. అయినా పవన్‌కు బుద్ధి రాలేదు. ఇకపై పవన్ పిచ్చి ప్రేలాపణలు తెలంగాణలో చెల్లవని ఓ వైపు తెలంగాణ వాదులు హెచ్చరిస్తూనే వున్నారు. అయినా లేపి తన్నించుకోవడం ఆనాటి నుంచి ఆంధ్రా నాయకులకు అలవాటే. ప్రజలు బాగానే వున్నారు. ఆంధ్రా నుంచి వచ్చి స్థిరపడిన వారు సంతోషంగానే వున్నారు. పవన్ లాంటి స్వార్ధ నాయకుల వల్లనే ప్రజలు ఆయోమయంలో పడిపోతున్నారు. ఏనాడో ఆంధ్రా ప్రజలే పవన్‌కు బుద్ది చెబుతారు. గతంలో చంద్రబాబుకు చెప్పారు. ఇప్పుడు పవన్‌కు చెప్పడానికి కూడా ఆంధ్రా ప్రజలే సిద్దంగా వున్నారు. సమైక్య వాదులకు తెలంగాణలో చోటు లేదు. వుండదు. ఇంత కాలానికైనా సరే పవన్ సమైక్య ముసుగు బట్టబయలైంది. తాను తెలంగాణ అభిమానిని అని చెప్పుకోవడం కాదు. తెలంగాణ ఎలా వచ్చిందన్న సంగతి తెలిసి కూడా సినిమా వేషాలు వేస్తే తెర చింపేస్తారు. మొన్నటి దాకా తెలంగాణ వచ్చిన తర్వాత 11 రోజులు అన్నం మానేశానని చెప్పి ఆంధ్రా ప్రజలను నమ్మించే ప్రయత్నంచేశాడు. అక్కడ సానుభూతి కోసం పాకులాడాడు. అయినా ఆంధ్రా ప్రజలు పవన్‌ను నమ్మలేదు. రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత పవన్ సినిమాలను కూడా జనం చూడడం మానేశారు. అయినా పవన్‌కు జ్ఞానోదయం కానట్లుంది. సొంతంగా పోటీ చేసే శక్తి లేదు. తాను ఏపిలో ముఖ్యమంత్రి అయ్యేందుకు రాలేదంటాడు. రాజకీయ పార్టీ పెట్టింది అధికారం కోసం కాదంటాడు. ఎప్పుడు ఏం మాట్లాడతాడో పవన్‌కే తెలియదు. ఇప్పుడు చెప్పిన మాట, మరో గంటకు వుండదు. అది కూడా తన గొప్పదనంగా చెప్పుకొని వెలికి నవ్వులు నవ్వుతుంటాడు. అవసరం లేని ఆవేశం ప్రదర్శిస్తుంటాడు. నోరు తెరిస్తే పచ్చి అబద్దాలు ఆడుతుంటాడు. ఇప్పుడు తెలంగాణ విభజన తీరు తనకు నచ్చలేదంటాడు. ఈ మాట తెలంగాణ ఏర్పాటు తర్వాత ఏమైంది. బిజేపి జాతీయ నాయకుల పదే పదే ఇదే మాట అంటున్నారు. ఆ మాటను ఇంత కాలానికి పవన్ వల్లె వేస్తున్నాడు. విభజన తీరు మీద ఎడుస్తున్నాడు. చరిత్రలో ఏ బిల్లు అయినా ప్రవేశ పెట్టినప్పుడు పార్లమెంటు తలుపు మూసే పాస్ చేస్తారన్న కనీస పరిజ్ఞానం లేదు. బిజేపి జాతీయ నాయకులు ఏది చెబితే అది మాట్లాడే డూడూ బసవన్నలా మాట్లాడే పవన్‌కు మాటల స్థిరత్వం లేదు. రాజకీయ స్థిరత్వం లేదు. నిజంగా పవన్‌కు ఏపి ప్రజల మీద ప్రేమ వుంటే ప్రత్యేక హెూదా సాదించు. ప్రత్యేక హెూదా గురించి మాట్లాడు. పదవీ కాంక్ష తర్వాత బిజేపి, తెలుగుదేశం నీడల్లో రాజకీయం చేస్తున్న సంగతి పవన్ కల్యాణ్ గుర్తు పెట్టుకోవాలి. ఏపి తెలంగాణ కలిసినప్పుడే తెలంగాణకు తీరని అన్యాయం జరిగింది. ఆదిలోనే ఆంధ్రా నాయకులు తెలంగాణను వంచించారు. తొలి నాడే పేరు మార్చేశారు. ఆఖరుకు తెలంగాణ అనే పదమే అసెంబ్లీలో, మీడియాలో నిషేదించారు. అరవై ఏళ్లు అన్యాయం చేశారు. తెలంగాణను సర్వనాశనం చేశారు. తెలంగాణ,ఆంధ్రా కలిసే రోజున తెలంగాణ 63 కోట్ల మిగులు బడ్జెట్ రాష్ట్రం. అదే ఆంధ్రా రాష్ట్రం 13 కోట్ల లోటు బడ్జెట్ రాష్ట్రం. తెలంగాణను కలుపుకొని తెలంగాన నిధులన్నీ కాజేశారు. ఆంధ్రా అభివృద్ధికి బాటలు వేసుకున్నారు. తెలంగాణను తెర్లు చేశారు. అయినా తెలంగాణలో రాజకీయం చేయాలంటే అది తెలంగాణ వాడై వుండాలి. పార్టీ నాయకుడు కూడా తెలంగాణ వాళ్లై వుండాలి. పవన్ కల్యాణ్ తెలంగాణకు చెందిన వ్యక్తి కాదు. పవన్ తెలంగాణ నాయకత్వానికి చోటు లేదు. పవన్ కల్యాణ్ ఏనాడైన ఉద్యమకాలంలో జై తెలంగాణ అన్న నాయకుడా? తెలంగాణ ఉద్యమాలలో పాలు పంచుకున్న వాడా? తెలంగాణకు వ్యతిరేకంగా గంగతో రాంబాబు అనే సినిమా తీసిన సినిమా వ్యక్తి పవన్‌కల్యాన్. ఆనాడే తెలంగాణ సమాజం పవన్ కల్యాన్‌ను వెలివేసింది. తెలంగాణ ఏర్పాటును వ్యతిరేకించిన పవన్‌కు తెలంగాణలో రాజకీయం చేసే నైతికత లేదు. తెలంగాణలో రాజకీయం చేయాలంటే తెలంగాణ ఉద్యమ కారుడై వుండాలి. పైకి సామాజిక తెలంగాణ అని పెద్ద పెద్ద మాటలు చెప్పి పవన్ కల్యాణ్ అన్న చిరంజీవి తెలంగాణ ప్రజల దృష్టిలో ఏనాడో విలన్‌అయ్యారు. ఇంత కాలం సమైక్య ముసుగు కనిపించకుండా చూసుకొని, ఇప్పుడు బైట పడిన పవన్ తెలంగాణకు మరో విలన్ అవుతున్నారు. సినిమాల్లో హీరోలుగా, ప్రజా జీవితంలో రాజకీయాలను ముందు పెట్టుకొని విలన్‌లౌతున్నారు. ఆడా వుంటా..ఈడా వుంటా కాదు...ఏపి ప్రజలు కన్నెర్ర చేస్తే ఆడా వుండవు. తెలంగాణ జోలికి వస్తే ఈడా వుండవు. ఇదే రేపు జరగబోయేది. అప్పుడు అసలైన రాజకీయం వుంటుంది. పవన్ తిక్క లెక్క తేలుతుంది. అక్కడ అమరావతి కట్టుకునే సోయి లేదు, కాని తెలంగాణ నవ నిర్మాణం చేస్తారట???

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి




మీ
కట్టా శివ సుబ్రహ్మణ్యం
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444

22ND ANNIVERSARY
వసంతాల అక్షరోద్యమం 2004-2026

"నేటిధాత్రి" 22వ వసంతపు తోరణం

చరిత్రను చెప్పాలన్నా, ఆ చరిత్రను నిక్షిప్తం చేయాలన్నా కావాల్సింది "అక్షరం"

"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో "21 మైలు రాళ్లు" దాటుకొని ముందుకు సాగుతూ, తెలుగు రాష్ట్రాల గుండెను నింపుకొని, తడి ఆరని అక్షరాలు మోసుకుంటూ పత్రికా ప్రయాణం సాగిస్తూ "22 వ వసంతం" లోకి దిగ్విజయంగా అడుగిడుతుందని సగర్వంగా చెబుతున్నాము.

"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో మీరు ఇప్పటివరకు అందించిన, అందిస్తున్న సహాయ, సహకారాలు మునుముందు కూడా ఇలాగే కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ....



మీ
కట్టా రాఘువేందర్ రావ్
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
9908658888, 8297779999



# నేటిధాత్రి

తెలుగు వార్త పత్రిక



గురువారం 04-06-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 60 రూ॥ 6.00



నేటిధాత్రి

22nd ANNIVERSARY

# 22వ వసంతపు తోరణం

## చరిత్రను చెప్పాలన్నా , ఆ చరిత్రను నిక్షిప్తం చేయాలన్నా కావాల్సింది "అక్షరం"

"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో "21 మైలు రాళ్లు " దాటుకొని ముందుకు సాగుతూ , తెలుగు రాష్ట్రాల గుండెను నింపుకొని , తడి ఆరని అక్షరాలు మోసుకుంటూ పత్రికా ప్రయాణం సాగిస్తూ **"22 వ వసంతం"** లోకి దిగ్విజయంగా అడుగిడుతుందని సగర్వంగా చెబుతున్నాము.

## "నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో

**మీరు ఇప్పటివరకు అందించిన , అందిస్తున్న సహాయ , సహకారాలు మునుముందు కూడా ఇలాగే కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ....**



మీ
కట్టా శివ సుబ్రహ్మణ్యం
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444

22ND ANNIVERSARY
వసంతాల అక్షరోద్యమం



మీ
కట్టా రాఘవేందర్ రావ్
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
9908658888, 8297779999

Corporate Office Address :

Srinivasa Nilayam 3rd Floor UBI Colony Road no: 03
Near TV9 Office Banjara Hills Hyderabad Pin Code : 500034



# నేటిధాత్రి

22ND ANNIVERSARY

తెలుగు వార్త పత్రిక



గురువారం 04-06-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 60 రూ॥ 6.00

## ఢిల్లీ హోటల్‌లో ఘోర అగ్నిప్రమాదం




- 21 మంది సజీవ దహనం.. 20 మందికి పైగా గాయాలు
- ప్రమాద ఘటనపై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి

న్యూఢిల్లీ, నేటిధాత్రి: :
దేశ రాజధాని ఢిల్లీలో ఘోర అగ్నిప్రమాదం సంభవించి 21 మంది ప్రాణాలు కోల్పోయిన విషాద

12 లో

## మద్యం విక్రయాలపై ప్రత్యేక దృష్టి

- కొత్తగా 150, 200 ఎంఎల్ మద్యం సీసాలు
- వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా ఎక్సైజ్ శాఖ నిర్ణయం



హైదరాబాద్, నేటిధాత్రి:
తెలంగాణ రాష్ట్రంలో మద్యం విక్రయాలను మరింత

12 లో

## ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే పాలన అందిస్తాం"

### కర్ణాటక ముఖ్యమంత్రిగా డీకే శివకుమార్ ప్రమాణ స్వీకారం



- ఉప ముఖ్యమంత్రిగా జి. పరమేశ్వర్
- మొత్తం 13 మంది మంత్రుల ప్రమాణం
- సిద్ధరామయ్య, ఖర్గే తనయులకు కేబినెట్‌లో చోటు
- రాహుల్ గాంధీ, ఖర్గే, కేసీ వేణుగోపాల్, రేవంత్ రెడ్డి హాజరు

బెంగళూరు, నేటిధాత్రి:
కర్ణాటక రాజకీయాల్లో కీలక పరిణామంగా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు డీకే శివకుమార్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. బెంగళూరులోని లోక్‌భవన్‌లో బుధవారం సాయంత్రం ఘనంగా నిర్వహించిన కార్యక్రమంలో గవర్నర్ తావర్‌చంద్ గెహ్లాట్ ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు.

ప్రమాణ స్వీకార వేడుకకు వేలాదిగా కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజలు హాజరై డీకే శివకుమార్‌కు ఘన స్వాగతం పలికారు. రాజ్యాంగ పుస్తకాన్ని చేతబట్టి డీకే శివకుమార్ ముఖ్యమంత్రి పదవీ ప్రమాణం చేశారు. ప్రమాణ స్వీకారానికి ముందు వేదికపై నుంచి ప్రజలకు సాష్టాంగ నమస్కారం చేసి అందరి దృష్టిని ఆకర్షించారు.

#### సిద్ధరామయ్యకు వేదికపైనే గౌరవం

తన రాజకీయ గురువుగా భావించే సీనియర్ నేత సిద్ధరామయ్యకు డీకే శివకుమార్ వేదికపైనే ప్రత్యేక గౌరవం తెలిపారు. ఇద్దరు నాయకులు పరస్పరం అభినందించుకోవడంతో సభా ప్రాంగణం చప్పట్లతో మార్మోగింది.

#### ఉప ముఖ్యమంత్రిగా జి. పరమేశ్వర్

కర్ణాటక మాజీ హోంమంత్రి, సీనియర్ కాంగ్రెస్ నేత జి. పరమేశ్వర్ ఉప ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆయనతో పాటు మరో 12 మంది ఎమ్మెల్యేలు మంత్రులుగా ప్రమాణం చేసి కొత్త మంత్రివర్గంలో చోటు దక్కించుకున్నారు.

#### మంత్రివర్గంలో ప్రముఖులకు స్థానం

కొత్త కేబినెట్‌లో మాజీ ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కుమారుడు యతీంద్ర సిద్ధరామయ్యకు, కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కుమారుడు ప్రియాంక్ ఖర్గేకు మంత్రివర్గంలో చోటు లభించింది.



దీంతో ఈ ఇద్దరు నేతల రాజకీయ భవిష్యత్తుకు మరింత బలం చేకూరినట్లు విశ్లేషకులు భావిస్తున్నారు.

గవర్నర్ తావర్‌చంద్ గెహ్లాట్ ప్రమాణ స్వీకారం చేయించిన మంత్రుల్లో జి. పరమేశ్వర్, కేజీ జార్జ్, రామలింగారెడ్డి, కృష్ణ బైరెగౌడ, యూటీ ఖాదర్, ఎంబీ పాటిల్, సతీశ్ జార్కిహోళి, ప్రియాంక్ ఖర్గే, యతీంద్ర సిద్ధరామయ్య, లక్ష్మీ హెబ్బాల్కర్ తదితరులు ఉన్నారు.

#### జాతీయ నాయకుల సందడి

ప్రమాణ స్వీకార కార్యక్రమానికి కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ హాజరై నూతన ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

అలాగే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుఖు సహా కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, సీనియర్ నేతలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

#### కుటుంబ సభ్యుల ఆనందం

డీకే శివకుమార్ భార్య ఉషా శివకుమార్, కుమార్తెలు, కుటుంబ సభ్యులు కార్యక్రమానికి



హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ముఖ్యమంత్రి పదవిని చేపట్టిన సందర్భంగా కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.

#### వివిధ వర్గాల ప్రతినిధుల హాజరు

ఈ కార్యక్రమంలో ఆధ్యాత్మిక గురువులు, రైతు సంఘాల ప్రతినిధులు, విద్యార్థి నాయకులు, పౌరసంఘాల ప్రతినిధులు, దళిత ఉద్యమ నాయకులు, కన్నడ పరిరక్షణ వేదికల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

#### కాంగ్రెస్‌కు కొత్త అధ్యాయం

కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీకి డీకే శివకుమార్ నాయకత్వం కొత్త అధ్యాయానికి నాంది పలుకుతుందని పార్టీ నేతలు అభిప్రాయపడుతున్నారు. పార్టీని కష్టకాలంలో నిలబెట్టిన నాయకుడిగా గుర్తింపు పొందిన డీకేకు ముఖ్యమంత్రి బాధ్యతలు అప్పగించడం ద్వారా కాంగ్రెస్ అధిష్ఠానం స్పష్టమైన సంకేతాలు ఇచ్చిందని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

## దక్షిణాఫ్రికాతో తెలంగాణకు కొత్త ద్వారాలు



హైదరాబాద్, నేటిధాత్రి:
తెలంగాణను ప్రపంచ స్థాయి పెట్టుబడులు, విద్య, వైద్యం, నైపుణ్యాభివృద్ధి కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక అడుగు వేసింది. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి దక్షిణాఫ్రికా ఉపాధ్యక్షుడు పాల్ మషాటిలే నేతృత్వంలోని ఉన్నతస్థాయి ప్రతినిధి బృందంతో కీలక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో విద్య, నైపుణ్యాభివృద్ధి, మెడికల్ టూరిజం, పరిశ్రమలు, పెట్టుబడులు, సాంకేతిక రంగాల్లో పరస్పర సహకారాన్ని మరింత విస్తరించుకునే అంశాలపై విస్తృత చర్చ జరిగింది.
సమావేశంలో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, రాష్ట్ర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

#### ప్రపంచానికి నైపుణ్య మానవ వనరుల కేంద్రంగా హైదరాబాద్

ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ, ముఖ్యంగా హైదరాబాద్ సాధించిన అభివృద్ధిని దక్షిణాఫ్రికా ప్రతినిధులకు వివరించారు. ఐటీ, ఫార్మా, రక్షణ, ఏరోస్పేస్ వంటి అత్యాధునిక రంగాలకు అవసరమైన నైపుణ్య మానవ వనరులను తయారు చేసి ప్రపంచానికి అందించే స్థాయికి హైదరాబాద్ ఎదిగిందన్నారు.

#### మెడికల్ టూరిజంలో తెలంగాణకు ప్రత్యేక గుర్తింపు

వైద్య రంగంలో తెలంగాణ సాధించిన పురోగతిని వివరిస్తూ, తక్కువ ఖర్చుతో అత్యున్నత వైద్య సేవలు అందుబాటులో ఉండటంతో మధ్యప్రాచ్య దేశాలతో పాటు అనేక దేశాల ప్రజలు చికిత్స కోసం హైదరాబాద్‌కు వస్తున్నారని సీఎం తెలిపారు.

#### తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2026కు ఆహ్వానం

గత ఏడాది నిర్వహించిన "తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025" విజయవంతమై ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడిదారులను ఆకర్షించిందని సీఎం గుర్తుచేశారు. ఈ ఏడాది డిసెంబర్‌లో నిర్వహించనున్న "తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2026"లో పాల్గొనాలని దక్షిణాఫ్రికా ఉపాధ్యక్షుడు పాల్ మషాటిలేతో పాటు ఆ దేశ పారిశ్రామికవేత్తలు, వ్యాపారవేత్తలను ఆహ్వానించారు. ఈ ఆహ్వానానికి స్పందించిన పాల్ మషాటిలే, పెద్ద సంఖ్యలో ప్రతినిధి బృందంతో పాల్గొంటామని హామీ ఇచ్చారు.

#### భారత్ ఫ్యూచర్ సిటీపై ప్రత్యేక ప్రజెంటేషన్

అంతర్జాతీయ విమానాశ్రయం సమీపంలో 30 వేల ఎకరాల్లో నిర్మిస్తున్న "భారత్ ఫ్యూచర్ సిటీ" ప్రాజెక్టును కూడా సీఎం వివరించారు. పూర్తిగా పర్యావరణహితంగా, నెట్-జీరో విధానంలో, ప్రపంచ స్థాయి మౌలిక వసతులతో ఈ నగరాన్ని అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. భవిష్యత్ పరిశ్రమలు, సాంకేతిక సంస్థలు, పరిశోధనా కేంద్రాలకు ఈ నగరం కేంద్రంగా మారుతుందని చెప్పారు.

#### పెట్టుబడులకు తెలంగాణ అనువైన గమ్యం

ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ తెలంగాణలో పరిశ్రమలకు అనుకూల వాతావరణం, పారదర్శక విధానాలు, వేగవంతమైన అనుమతుల వ్యవస్థ అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఆరోగ్య రంగంలో తెలంగాణ-దక్షిణాఫ్రికా భాగస్వామ్యం ఇరు దేశాలకు ప్రయోజనకరంగా ఉంటుందని పేర్కొన్నారు.

#### భారత్‌తో దక్షిణాఫ్రికాకు చారిత్రక బంధం

దక్షిణాఫ్రికా ఉపాధ్యక్షుడు పాల్ మషాటిలే మాట్లాడుతూ భారత్, దక్షిణాఫ్రికా దేశాల మధ్య దశాబ్దాలుగా బలమైన సాంస్కృతిక, ఆర్థిక సంబంధాలు కొనసాగుతున్నాయని చెప్పారు. ఆఫ్రికన్ కాంటినెంటల్ ఫ్రీ ట్రేడ్ ఏరియా ద్వారా భారత కంపెనీలు ఆఫ్రికా మార్కెట్లలోకి విస్తరించేందుకు దక్షిణాఫ్రికా కీలక వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు. ముఖ్యంగా ఫార్మా, ఆరోగ్య రంగాల్లో భారత సంస్థలకు అపార అవకాశాలు ఉన్నాయని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు తమను ఆకట్టుకున్నాయని, భవిష్యత్తులో మరింత సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నామని వెల్లడించారు.

## ఆన్‌లైన్ బెట్టింగ్‌కు రాజ్యాంగ రక్షణ లేదు



- సుప్రీంకోర్టు కీలక తీర్పు
- బెట్టింగ్ యాప్‌ల నిషేధానికి మార్గం సుగమం

న్యూఢిల్లీ, నేటిధాత్రి:
ఆన్‌లైన్ బెట్టింగ్‌కు రాజ్యాంగ పరిరక్షణ లేదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. వివిధ క్రీడలపై ఆన్‌లైన్ బెట్టింగ్‌ను నిషేధిస్తూ తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలు తీసుకొచ్చిన చట్టాలను అత్యున్నత న్యాయస్థానం సమర్థించింది. జస్టిస్

12 లో

## తెలంగాణ కచ్చితంగా భూమిపుత్రుల జాగీరే

హైదరాబాద్, నేటిధాత్రి:
తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు, రాష్ట్ర ఆత్మగౌరవం, తెలంగాణ ప్రజల మనోభావాలపై అనుచిత వ్యాఖ్యలు చేయొద్దంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌కు ఘాటు హెచ్చరిక జారీ చేశారు. తెలంగాణ కచ్చితంగా ఇక్కడి భూమిపుత్రుల జాగీరేనని స్పష్టం చేసిన కేటీఆర్, తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే వ్యాఖ్యలను సహించబోమన్నారు.
బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో మీడియాతో మాట్లాడిన కేటీఆర్, పవన్ కళ్యాణ్ ఇటీవల చేసిన వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించారు. ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రిగా పవన్ కళ్యాణ్‌ను గౌరవిస్తామని, సోదరుడిగా ఇంటికి వస్తే ఆహ్వానించి హైదరాబాద్ బిర్యానీ పెట్టగలమని, కానీ తెలంగాణ సచివాలయంలో కూర్చుంటానని లేదా తెలంగాణ రాజకీయాలను శాసిస్తానని భావిస్తే ప్రజలు అంగీకరించరని స్పష్టం చేశారు.



#### తెలంగాణపై ఎందుకీ వ్యతిరేకత?


"తెలంగాణ ఏర్పడినప్పుడు 11 రోజులు అన్నం తినలేదని మీరే చెప్పారు. అలాంటి వ్యక్తి ఇప్పుడు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజున సభలు నిర్వహిస్తూ తెలంగాణ భావజాలాన్ని ప్రశ్నించడం ఎందుకు?" అని కేటీఆర్ నిలదీశారు.

- ఇంటికి వస్తే సోదరుడిగా ఆదరిస్తా.. బిర్యానీ పెడతా
- మా సచివాలయంలో వేలు పెడతానంటే ఊరుకోం
- తెలంగాణ ఏర్పడినప్పుడు 11 రోజులు అన్నం తినలేదన్నావ్
- తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజే సభ ఎందుకు?
- పోటీ చేయండి.. కానీ ప్రజల మనోభావాలు గౌరవించండి
- ప్రాంతీయవాదం ఉగ్రవాదమైతే.. పొట్టి శ్రీరాములు పోరాటం ఏమిటి?
- తెలంగాణకు దిక్సూచి కేసీఆరే.. వేరెవ్వరూ అవసరం లేదు
- వందలాది బలిదానాలతో సాకారమైన తెలంగాణ
- తెలంగాణ కథలో నెంబర్ వన్ విలన్ కాంగ్రెస్
- కేసీఆర్ దీక్ష లేకపోతే తెలంగాణ వచ్చేది కాదు
- రెండున్నరేళ్లలో కాంగ్రెస్ చేసిందేమిటి?
- అప్పులు చేయడంలో రేవంత్ ప్రభుత్వం రికార్డు
- కరోనా కంటే కాంగ్రెస్ ప్రమాదమని ప్రజలకు అర్థమైంది
- తెలంగాణ కంటే ఎక్కువ అభివృద్ధి ఎక్కడ జరిగిందో చూపించండి
- నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటా: కేటీఆర్
- పవన్ మాట్లాడేముందు తెలంగాణ చరిత్ర తెలుసుకోవాలి
- ప్రజలుగా కలిసి ఉండాలి.. తెలంగాణ గౌరవాన్ని కాపాడాలి

తెలంగాణలో జనసేన పార్టీ కొత్తగా చేసేదేముందని ప్రశ్నించిన ఆయన, దేశభక్తి గురించి తమకు పాఠాలు చెప్పాల్సిన అవసరం లేదన్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లోనూ, అంతకుముందు జరిగిన ఎన్నికల్లోనూ జనసేన పోటీ చేసిందని గుర్తుచేశారు.

12 లో

## రైతుల కన్నీటి గాథపై కలెక్టర్‌కు ఫోన్



- పాలకుర్తి మార్కెట్ యార్డులో ధాన్యం దుస్థితి పరిశీలన
- దమ్ముంటే కాంగ్రెస్ మంత్రులు యార్డుకు వచ్చి రైతుల బాధలు చూడాలి
- కొనుగోళ్లు వేగవంతం చేసి బోనస్ విడుదల చేయాలని డిమాండ్

12 లో

పాలకుర్తి, నేటిధాత్రి:
అకాల వర్షాలతో ధాన్యం తడిసి, కొనుగోళ్లు మందగించి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులకు అండగా నిలుస్తూ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్

## తెలంగాణ అభివృద్ధి, పెట్టుబడులపై ప్రత్యేక దృష్టి

### టీఆరెస్ చీఫ్ కల్వకుంట్ల కవితతో బ్రిటిష్ డిప్యూటీ హై కమిషనర్ భేటీ

- భారత్-యునైటెడ్ కింగ్‌డమ్ ద్వైపాక్షిక సంబంధాలు, తెలంగాణ అభివృద్ధి అంశాలపై విస్తృత చర్చ
- బంజారాహిల్స్‌లోని టీఆరెస్ కార్యాలయంలో మర్యాదపూర్వక సమావేశం



హైదరాబాద్, నేటిధాత్రి:
తెలంగాణ రక్షణ సేన (టీఆరెస్) చీఫ్ కల్వకుంట్ల కవితతో బ్రిటిష్ డిప్యూటీ హై కమిషనర్ గారెత్ విన్ ఓవెన్ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. హైదరాబాద్‌లోని బంజారాహిల్స్ ప్రాంతంలో ఉన్న తెలంగాణ రక్షణ సేన కేంద్ర కార్యాలయంలో జరిగిన ఈ సమావేశం రాజకీయ, దౌత్య వర్గాల్లో ఆసక్తిని రేకెత్తించింది.

కల్వకుంట్ల కవితకు గారెత్ విన్ ఓవెన్ శుభాకాంక్షలు తెలియజేయగా, ఇరు పక్షాలు పలు సమకాలీన అంశాలపై అభిప్రాయాలు పంచుకున్నాయి.



ఈ సమావేశానికి హైదరాబాద్ బ్రిటిష్ హైకమిషన్‌కు చెందిన పొలిటికల్ అండ్ ఎకనామిక్ అడ్వైజర్ నళిని రఘురామన్ కూడా హాజరయ్యారు.

12 లో

## పవన్‌కు గద్దర్ కుమార్తె వెన్నెల హెచ్చరిక

- "తెలంగాణ ఆత్మగౌరవాన్ని కించపరిచే వ్యాఖ్యలు సహించం"
- పవన్ వ్యాఖ్యలపై తెలంగాణ వర్గాల్లో ఆగ్రహం
- "తెలంగాణ కోసం జరిగిన పోరాటాన్ని, అమరవీరుల త్యాగాలను అవమానించే హక్కు ఎవరికీ లేదు": వెన్నెల.




హైదరాబాద్, నేటిధాత్రి:
ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తెలంగాణపై చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా తీవ్ర దుమారం రేపుతున్న వేళ, ప్రజాగాయకుడు గద్దర్ కుమార్తె వెన్నెల తీవ్రంగా స్పందించారు. తెలంగాణ రాష్ట్రం, తెలంగాణ ఉద్యమం, అమరవీరుల త్యాగాలను కించపరిచేలా ఎవరైనా మాట్లాడితే ప్రజలు సహించరని ఆమె హెచ్చరించారు.


12 లో

# కేసీఆర్ అంటేనే ఒక శకం.. ఒక యుగం!




## తెలంగాణ అంటేనే ఒక డిక్షనరీ.. కేసీఆర్ అంటేనే డిస్కవరీ!





## భౌతిక తెలంగాణ, భౌగోళిక తెలంగాణ సృష్టి కర్త కేసీఆర్



చీఫ్ ఎడిటర్
కట్టా రాఘువేందర్ రావ్
9063524136, 9908658888

- తెలంగాణ ఉన్నంతవరకు చేరపలేని పదం కేసీఆర్!
- ఎప్పటికీ చెరిగిపోనిది కేసీఆర్ కీర్తి... కేసీఆర్ మాత్రమే తెలంగాణ ఆర్తి.
- మసక బారెందుకు కేసీఆర్ గోడల మీద రాత కాదు.



హైదరాబాద్, నేటిధాత్రి:
ఈ నేల మీద కొందరే కారణ జన్ములు ఉద్భవిస్తారు. వాళ్లే చరిత్రకు శ్రీకారం చుడతారు. చరిత్ర కారులౌతారు. యుగ పురుషులౌతారు. తమ శకాన్ని ఆవిష్కరిస్తారు. అది ఏ స్దాయిలో వున్నా, ఆయా ప్రాంతాల జీవితాలలో వెలుగులు నింపుతారు. మన దేశంలో దేశ స్వాతంత్ర్య పోరాటం తర్వాత కూడా కొని ఉద్యమాలు సాగాయి. పోరాటాలు జరిగాయి.

అందులో దేశమంతా గొప్పగా చెప్పుకునే ఉద్యమం తెలంగాణ ఉద్యమం. ఆది సాదా సీదా ఉద్యమం కాదు. సుమారు 60 ఏళ్లపాటు ఒక ప్రాంత ప్రజలు తమకు విముక్తి కావాలని కోరుకున్నారు. మరో ప్రాంత నాయకులు దృత రాష్ట్ర కౌగిలిలో నలిగిపోతున్నామని కోరారు. అలా అరవై ఏళ్లపాటు ఒక ప్రాంతం తమ ఆర్తిని అనేక రకాల ఉద్యమ స్వరూపాలలో చెప్పినా కేంద్రం అంగీకరించలేదు. అలా తెలంగాణ ప్రాంతం అనుభవించిన కష్టం అంతా ఇంతా కాదు. అందులోనై అరవై ఏళ్లు అంటే అది చిన్న సమయం కాదు. ఒక తరం కన్నీళ్లతోనే వెళ్లిపోయింది. మరో తరం ఆ కన్నీటిని మోస్తున్న సమయంలో తెలంగాణలో యుగ పురుషుడు అవతరించారు. ఆయనే కేసిఆర్. తెలంగాణ అనే ప్రాంత ప్రజల ఆకాంక్ష నెరవేర్చడానికి కేసిఆర్ చేసిన ప్రయత్నం విజయవంతమైంది. అరవై ఏళ్లుగా సాద్యం కాని, సాద్యం కాదనుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని సాదించారు. అయితే దేశ స్వాతంత్ర్యం వందేళ్లపాటు సాగింది. అంతకు ముందు కూడా జరిగింది. కాని ఆఖరు దశలో సుమారు ఓ ముప్పై సంవత్సరాల పాటు ముందుండి నడిపిన మహాత్మాగాంధీకి కీర్తి మిగిలింది. అంటే అంతకు ముందు ఉద్యమాలు, పోరాటాలు చేసిన వారి పంథాలో కాకుండా తనదైన శైలిలో ఉద్యమాలను రూపకల్పన చేసిన మహాత్మాగాందీని ఆంగ్లేయులు తట్టుకోలేకపోయారు. స్వాతంత్ర్యం ఇచ్చారు. అలాగే తెలంగాణ విషయంలోనూ సరిగ్గా అదే జరిగింది. తెలంగాణ, ఆంధ్ర రెండూ కలిసి నాటి నుంచే మొదలైన అసంతృప్తి కొద్ది రోజుల్లోనే తారాస్దాయికి చేరుకున్నది. అది ఉద్యమ రూపం దాల్చింది. ఇక అప్పటి నుంచి కేసిఆర్ తెలంగాణ సాదించే వరుకు సాగింది. కాని ఒక్క కేసిఆర్ హయాంలోనే పద్నాలుగు సంవత్సరాల పాటు నిరంతరం అలుపు లేని తెలంగాణ పోరాటం జరిగింది. మహాత్మా గాంధీ తన ఉద్యమ ప్రస్తానాన్ని ఎలా మొదలు పెట్టారో అలాగే రైతు ఉద్యమాలతో మొదలు పెట్టి అహింసా వాదంతో తెలంగాణ సాధించిన కారణ జన్ముడు కేసిఆర్. అలాంటి నాయకుడు యుగానికి ఒక్కరు జన్మిస్తారు. అసలు తెలంగాణ రాష్ట్రం సాధన అనేది ఎంత కష్టమైందనేది ఆ తరంలో తెలంగాణ కోసం ఆత్మశుద్ధిగా పోరాటం చేసిన వాళ్లకు మాత్రమే తెలుసు. డిసెంబర్ 9 తెలంగాణ ప్రకటన తర్వాత తెలంగాణ ఉద్యమంలోకి దూరిన వారికి ఏం తెలుసు. మొదట జెండా ఎత్తిన వారికి మాత్రమే ఉద్యమ స్ఫూర్తి వుంటుంది. తెలంగాణ వస్తుందన్న నమ్మకం కేసిఆర్ కల్పించిన తర్వాత కలిసి వచ్చిన స్వార్ధ రాజకీయ శక్తులకు తెలంగాణ విలువ తెలియదు. తెలంగాణ ఉద్యమ విలువ తెలియదు. తెలంగాణ అస్థిత్వం గురించి తెలియదు. తెలంగాణ ఆత్మ గౌరవం ఎంత గొప్పదో అసలే తెలియదు. తెలంగాణ స్వేచ్ఛను పొందిన తర్వాత కూడా పరాయి నాయకులకు బానిసలుగా బతకడం తెలిసిన వారికి తెలంగాణ గురించి ఏమీ తెలియదు. కేసిఆర్ శకాన్ని చూసి వాళ్లు తట్టుకోలేరు. కేసిఆర్ చరిత్ర ఆనవాళ్లు వాళ్ల కళ్ల ముందు కదలాడుతుంటే ఓర్చుకోలేరు. పచ్చి తెలంగాణ వ్యతిరేకులు తెలంగాణ రావడమే ఇష్టం లేనివాళ్లు. తెలంగాణ కల నెరవేరితే కలలో కూడా నిద్రపోలేదు. కడుపు నిండా సమైక్య వాదం నింపుకొని, పైకి తెలంగాణ అని గర్వంగా ఎలుగెత్తి చాటలేని దద్దమ్మల మూలంగానే ఇంకా తెలంగాణ కన్నీరు పెడుతోంది. అయినా తెలంగాణ నిండా కేసిఆర్ అనే రక్షణ కవచం వుంది. తెలంగాణలో సీమాంధ్రకు చెందిన నాయకుల విగ్రహాల ప్రతిష్ట మళ్లీ మొదలైంది. సీమాంధ్ర నేతల మోచేతి నీళ్లకు అలవాటు పడిన వాళ్లు చేస్తున్న పనికి తెలంగాణ సలసల కాగుతోంది. ఏపిలో యుగ పురుషులు, శక పురుషులు లేరు. అందరూ సాదారణ పురుషులే. ఆంద్రా ప్రజల కోసం పోరాటాలు చేసిన నాయకులు ఎవరూ లేరు. ఆ ప్రాంత అస్థిత్వం ఎక్కడా దెబ్బతిన్నది లేదు. అందుకోసం ప్రయత్నం చేయాల్సిన అవసరం ఎవరికీ వచ్చింది లేదు. కాని తెలుగు ఆత్మగౌరవం అంటూ ఎన్టీఆర్ పేరు చెప్పడం అనేది మిద్య. తెలుగు ఆత్మగౌరవం అనేది ఒకరు ఇస్తే వచ్చేది కాదు. ఒకరితో వచ్చిందికాదు. కేసిఆర్ లాగా ఒక తెలంగాణ ప్రాంతానికి స్వాతంత్ర్యం తెచ్చిన నాయకుడు ఎన్టీఆర్ కాదు. కేసిఆర్ ఒక చరిత్రే కాదు. తెలంగాణకు జాగ్రఫీని సృష్టించిన నాయకుడు. తెలంగాణ ఉన్నంత కాలమే కాదు, ఈ భూమి వున్నంత కాలం కేసిఆర్ కీర్తి వుంటుంది. ఎన్టీఆర్ ఒక సినిమా నటుడు మాత్రమే. ఆయన విగ్రహాలు తెలంగాణలో పెట్టుకుంటే వచ్చే స్ఫూర్తి ఏమీ లేదు. ఎన్టీఆర్‌కు పోరాటాలా చరిత్ర లేదు. ఉద్యమ ప్రస్తానం అసలే లేదు. రాజకీయ ప్రవేశం కోసం ప్రయత్నం చేసిన ఎన్టీఆర్‌ను ఆనాడు ఎవరూ పట్టించుకోలేదు. దాంతో ఆయన పార్టీ పెట్టారు. గెలిచారు. ఓపెన్ మార్కెట్‌లో బియ్యం ధర రూ.4కు వున్న రోజుల్లో రూ.2కిలో ఇచ్చి పేదల దేవుడు అని కీర్తింపజేసుకున్నారు. ఎన్టీఆర్ పాలించిన కాలంలోనే ఆయనపై వచ్చిన సినిమాలు అన్నీ ఇన్నీ కాదు. యుగ పురుషుడే అయితే ఐదేళ్లకు ఎన్టీఆర్‌ను ఎందుకు జనం ఓడించారు. తెలంగాణ వెనుకబాటు నుంచి విముక్తి చేయలేదు. తెలంగాణ రైతుల నడ్డి విరిచిన నాయకుడు ఎన్టీఆర్. హార్స్ పవర్‌కు రూ.50 చొప్పున ఆ రోజుల్లోనే వసూలు చేసిన పాలకుడు ఎన్టీఆర్. అలాంటి నాయకుడు తెలంగాణకు ఎలా స్ఫూర్తి దాత అవుతారు. ఆయనను చూసి ఎవరు స్ఫూర్తి పొందాలి. స్ఫూర్తి దాత, ప్రదాత అంటే కేసిఆర్. ఆయనను చూసి ఎన్నొ నేర్చుకోవచ్చు. తెలంగాణ నేలన వున్న సుగుణాలన్నీ కేసిఆర్‌లో వున్నాయి. ఎన్టీఆర్ సినిమాల్లో తెరమీద పాత్రలు వేస్తే, కేసిఆర్ ప్రజా క్షేత్రంలో అనేక రూపాలలో తెలంగాణ సాదనను నడిపించారు. రెండు గంటల సినిమాలకు ఎన్టీఆర్ పరిమితమైన నటుడు. పద్నాలుగేళ్ల నిరంతరం అలుపులేని పోరాటం సాగించిన మహా నాయకుడు కేసిఆర్. అలాంటి కేసిఆర్ తెలంగాణకు దేవుడు. తెలంగాణ కోసం ఎంతోమంది ఉద్యమాలు చేశారు. పోరాటాలు చేశారు. కాని రాజ్యంతో కొట్లాడలేక వదిలేశారు. కేంద్రం ఒత్తిని తట్టుకోలేక పదవుల కోసం పాకులాడారు. తెలంగాణ కాడి కింద పడేశారు. రాజకీయ నాయకులు తెలంగాణ గొంతును సవరించుకోలేకపోయినా, కవులు, కళాకారులు, జర్నలిస్టులు మాత్రం తెలంగాణను మోస్తూనే వచ్చారు. తెలంగాణ వాదాన్ని సజీవంగా వుంచారు. 2000లో అందరూ కలిసి తెలంగాణ వాదాన్ని కేసిఆర్ చేతిలో పెట్టారు. ఆ పదాన్ని నోటి నిండా పలుకుతూ, ఆ జెండాను భుజం మీద మోస్తూ పద్నాలుగు సంవత్సరాల పోరాటం చేసిన తెలంగాణ సాదించిన సారధి కేసిఆర్. తెలంగాణ సాధనలో అనేక రకాల రూపాలను ఆవిష్కరించారు. తెలంగాణ తెచ్చిన తర్వాత ఎన్ని రకాల సంక్షేమ పథకాలు అమలు చేశారో...ఉద్యమ సమయంలో అన్ని రకాల పోరాటాల స్వరూపాలను కూడా ఆవిష్కరించారు. తెలంగాణ ఉద్యమాన్ని ర్యాలీలు, ధర్నాలు, నిరసనలు, దీక్షలు, రిలే నిరాహార దీక్షలు, ఆమరణ నిరాహార దీక్షలు, పెన్ డౌన్ కార్యక్రమాలు, గులాబీ పువ్వులు చేతిలో పెట్టడం, వంటా వార్పులు, మిలియన్ మార్చులు, రైల్ రోకోలు, పాదయాత్రలు. ఇలా సమయాన్ని బట్టి అహింసాయుతమైన తెలంగాణ ఉద్యమాన్ని నిర్వహించిన నాయకుడు కేసిఆర్. ఉద్యమాలతో తెలంగాణ సాధన సరిపోదని, రాదని రాజకీయ చాణక్యంతోనే సాధించాలని తెలంగాణ రాష్ట్రసమితితో అటు ఎన్నికలు, ఇటు ప్రజా క్షేత్రంలో పోరాటాలు ఆవిష్కరించి తెలంగాణ సాధించిన ఈ తరం శకపురుషుడు కేసిఆర్. అంతే కాని తెలంగాణ నడి బొడ్డున యుగ పురుషులంటూ కట్టు కధలతో ఇతరుల విగ్రహాలతో తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తే మళ్లీ తెలంగాణ సమాజం మేలుకోవాల్సి వస్తుంది. కేసిఆర్ ఒక్కసారి గొంతు సవరిస్తే చాలు..పక్క రాష్ట్ర నాయకులు పారిపోవాల్సిందే.

- స్వీయ తెలంగాణ తల రాత రాసిన అపర బ్రహ్మ.
- తెలంగాణకు కేసీఆరే జాగ్రఫీ.
- తెలంగాణ ఆత్మ గౌరవం కేసీఆర్.
- తెలంగాణ కు మలి తరం లో ఆత్మ నింపిన యుగ కర్త కేసీఆర్.
- తెలంగాణలో ఈ శక స్ఫూర్తి ప్రదాత కేసీఆర్.
- భవిష్యత్తు తెలంగాణకు కేసీఆర్ అనే పదమే ఊపిరి.
- ఆ ఊపిరి తెలంగాణ మొత్తం ఆవహించి వుంది.
- ఆ గర్జన ఎన్ని యుగాలైనా వినిపిస్తూనే వుంటుంది.
- తెలంగాణ వ్యతిరేకుల గుండెల్లో మారుమ్రోగుతూనే వుంటుంది.
- కేసీఆర్ ఒక కడలి ప్రపంచం...తెలంగాణ అలల రువ్వడి ప్రతి రూపం.
- తెలంగాణ కడలి అలల గర్జన ఎల్ల కాలం కొనసాగుతూనే ఉంటుంది.
- ఎన్ని యుగలైనా కేసీఆర్ నామ స్మరణ జరుగుతూనే వుంటుంది.
- కేసీఆర్ తెలంగాణ సెంటిమెంట్.. తెలంగాణ స్టేట్ మాన్ కూడా!

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి





# నేటిధాత్రి 9 NETI DHATHRI

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా
"నేటిధాత్రి 9" యూట్యూబ్ ఛానల్ లో పనిచేయుటకు
ఆసక్తి కలిగిన కెమెరామెన్లు, రిపోర్టర్లకు



# ఆహ్వానం

పత్రికా రంగంలో "23 వసంతాల" అనుభవం
కలిగిన "నేటిధాత్రి" తెలుగు వార్త పత్రిక ఆధ్వర్యంలో
ఇప్పుడు "నేటిధాత్రి 9" యూట్యూబ్ ఛానల్‌ని
"పాఠక దేవుళ్ళ కోసం " " శక్తి బ్రాడ్ కాస్టింగ్స్ " ద్వారా
మీ ముందుకు తీసుకు వస్తున్నామని తెలుపుటక సంతోషిస్తున్నాము.

"నేటిధాత్రి" పత్రికను ఆదరించిన
విధంగానే "నేటిధాత్రి 9"
" యూట్యూబ్ ఛానల్ " కూడా
ఆదరిస్తారని కోరుకుంటూ....



మీ
కట్టా శివ సుబ్రహ్మణ్యం
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444



మీ
కట్టా రాఘవేందర్ రావ్
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
8297779999

## సంప్రదించవలసిన చిరునామా..

**Srinivasa Nilayam 3rd Floor UBI Colony Road no: 03**
**Near TV9 Office Banjara Hills Hyderabad Pin Code : 500034**




మీ
కట్టా శివ సుబ్రహ్మణ్యం
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444

22ND ANNIVERSARY
వసంతాల అక్షరోద్యమం
2004-2026

"నేటిధాత్రి" 22వ వసంతపు తోరణం

చరిత్రను చెప్పాలన్నా , ఆ చరిత్రను నిక్షిప్తం చేయాలన్నా కావాల్సింది "అక్షరం"

"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో "21 మైలు రాళ్లు" దాటుకొని ముందుకు సాగుతూ , తెలుగు రాష్ట్రాల గుండెను నింపుకొని , తడి ఆరని అక్షరాలు మోసుకుంటూ
పత్రికా ప్రయాణం సాగిస్తూ "22 వ వసంతం" లోకి దిగ్విజయంగా అడుగిడుతుందని సగర్వంగా చెబుతున్నాము.
"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో మీరు ఇప్పటివరకు అందించిన , అందిస్తున్న సహాయ , సహకారాలు మునుముందు కూడా ఇలాగే కొనసాగాలని మనస్పూర్తిగా కోరుకుంటూ....



మీ
కట్టా రాఘవేందర్ రావ్
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
9908658888, 8297779999




# రాజకీయాల్లోకి ధనుష్..? కోలీవుడ్‌లో కొత్త చర్చ!



తమిళనాడులో సినిమా, రాజకీయాలకు దశాబ్దాలుగా విడదీయరాని అనుబంధం ఉంది. ఎంజీఆర్, జయలలిత, విజయకాంత్ వంటి సినీ ప్రముఖుల నుంచి నేటి దళపతి విజయ్ వరకు ఎంతోమంది సినీ తారలు రాజకీయ రంగంలో తమదైన ముద్ర వేశారు. ఈ నేపథ్యంలో కోలీవుడ్ స్టార్ హీరో, జాతీయ అవార్డు గ్రహీత ధనుష్ కూడా భవిష్యత్తులో రాజకీయాల్లోకి అడుగుపెడతారా అనే చర్చ మరోసారి తెరపైకి వచ్చింది.

ఇటీవల ధనుష్ రాజకీయ ప్రవేశంపై ఆయన తండ్రి, ప్రముఖ దర్శకుడు కస్తూరి రాజా చేసిన వ్యాఖ్యలు తమిళ రాజకీయ, సినీ వర్గాల్లో ఆసక్తికర చర్చకు దారితీశాయి. చెన్నైలో జరిగిన ఓ సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొన్న కస్తూరి రాజాను ధనుష్ రాజకీయాలపై ప్రశ్నించగా, ప్రజాస్వామ్యంలో రాజకీయాల్లోకి ఎవరైనా రావచ్చని, అది పూర్తిగా వ్యక్తిగత నిర్ణయమని సమాధానమిచ్చారు.


తనకు రాజకీయాల్లోకి వచ్చే ఉద్దేశం లేదని స్పష్టం చేసిన ఆయన, భవిష్యత్తులో తన కుమారులు ధనుష్, సెల్వరాఘవన్ లేదా తన మనవళ్లు కూడా రాజకీయాల్లోకి రావచ్చని పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలతో ధనుష్ రాజకీయ భవిష్యత్తుపై కొత్త ఊహాగానాలు మొదలయ్యాయి.

ఈ సందర్భంగా తన జీవిత ప్రయాణాన్ని గుర్తు చేసుకున్న కస్తూరి రాజా భావోద్వేగానికి గురయ్యారు. తేని జిల్లా నుంచి ఉపాధి కోసం చెన్నైకి వచ్చిన రోజుల్లో తన వద్ద కనీసం రూ.50 కూడా లేవని చెప్పారు. భార్య విజయలక్ష్మి ప్రోత్సాహంతోనే సినీ రంగంలో నిలదొక్కుకున్నానని వెల్లడించారు. తమ కుటుంబ ఆర్థిక పరిస్థితిని మార్చిన చిత్రం ధనుష్ తొలి సినిమా 'తుళ్లువదో ఇళమై' అని పేర్కొన్నారు.

ఇక ధనుష్ విషయానికి వస్తే.. నటుడిగానే కాకుండా దర్శకుడు, నిర్మాత, గాయకుడిగానూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు. తమిళనాడు వ్యాప్తంగా అభిమాన సంఘాల ద్వారా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. పేద విద్యార్థులకు విద్యా సహాయం, వరదల సమయంలో సహాయక చర్యలు, నిరుపేదలకు నిత్యావసర వస్తువుల పంపిణీ వంటి కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు.

ఈ సేవా కార్యక్రమాలే భవిష్యత్తు రాజకీయ ప్రవేశానికి పునాది కావచ్చనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా ఉన్న ధనుష్, ఒకవైపు సినీ రంగంలో విజయాలు అందుకుంటూనే మరోవైపు ప్రజలకు చేరువవుతున్నారు. దీంతో భవిష్యత్తులో రాజకీయ రంగ ప్రవేశం చేస్తారా లేదా అన్నది ఆసక్తికరంగా మారింది.

# 'ది హార్ట్ ఆఫ్ ఇరుముడి'.. రవితేజ-శివ నిర్వాణ కొత్త సినిమా గ్లింప్స్ రిలీజ్



మాస్ మహారాజా రవితేజ, డైరెక్టర్ శివ నిర్వాణ కాంబినేషన్‌లో మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న చిత్రం 'ఇరుముడి'. ఈ సినిమాకు సంబంధించిన ఫస్ట్ గ్లింప్స్ వీడియో 'ది హార్ట్ ఆఫ్ ఇరుముడి'ని చిత్రబృందం తాజాగా విడుదల చేసింది. ఈ గ్లింప్స్ చూస్తుంటే.. తండ్రీకూతుళ్ల మధ్య ఉండే బలమైన ఎమోషనల్ బాండింగ్ చుట్టూ కథ ఉండబోతున్నట్లు తెలుస్తుంది. తాగుడికి బానిసైన తండ్రి ఆ వ్యసనానికి దూరమవ్వడం కోసం అయ్యప్ప మాలా వేసిన అనంతరం జరిగిన సంఘటనలు ఏంటి అనేది ఈ సినిమా కథ. అయ్యప్ప స్వామి భక్తి, అయ్యప్ప మాల నేపథ్యంతో పాటు హై-వోల్టేజ్ యాక్షన్ సీక్వెన్స్‌లు, ఆధ్యాత్మికత, ఫ్యామిలీ ఎమోషన్స్ సమానంగా ఉండేలా రవితేజను ఒక సరికొత్త రిఫ్రెషింగ్ అవతార్‌లో చూపించబోతున్నాడు శివ నిర్వాణ. ఈ చిత్రంలో ప్రియా భవానీ శంకర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, రవితేజ కుమార్తెగా బేబీ నక్షత్ర, ఇతర కీలక పాత్రల్లో సాయికుమార్, అజయ్ ఘోష్, రమేష్ ఇందిరా, స్వాసిక నటిస్తున్నారు. జి.వి. ప్రకాష్ కుమార్ అద్భుతమైన సంగీతాన్ని అందిస్తున్న ఈ చిత్రానికి విష్ణు శర్మ సినిమాటోగ్రాఫర్‌గా వ్యవహరిస్తున్నారు. ప్రస్తుతం చివరి దశ షూటింగ్‌తో పాటు పోస్ట్ ప్రొడక్షన్ పనులను కూడా వేగంగా జరుపుకుంటున్న ఈ చిత్రాన్ని జులై లేదా ఆగస్టు 2026లో భారీ స్థాయిలో విడుదల చేయడానికి చిత్రబృందం ప్లాన్ చేస్తోంది.



# కుమార్తె పెళ్లి.. సీఎం విజయ్‌ను ఆహ్వానించిన ఖుష్బూ సుందర్ దంపతులు

తమిళనాడు రాజకీయ, సినీ వర్గాల్లో ఒక ఆసక్తికరమైన సంఘటన చోటుచేసుకుంది. ప్రముఖ నటి, బీజేపీ నాయకురాలు ఖుష్బూ సుందర్, ఆమె భర్త, ప్రముఖ సినీ దర్శకుడు సుందర్ సి. తమ కుమార్తె అవంతిక వివాహ వేడుకకు తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్‌ను వ్యక్తిగతంగా కలిసి ఆహ్వానించారు. ముఖ్యమంత్రి విజయ్ నివాసానికి వెళ్లిన ఖుష్బూ దంపతులు, తమ కుమార్తె అవంతిక, కాబోయే అల్లుడు శ్రవణ్ శ్రీనివాసన్ ల వివాహ పత్రికను ఆయనకు అందజేసి ఆశీస్సులు కోరారు.

ఈ ప్రత్యేక కలయికకు సంబంధించిన వివరాలను, ఫోటోలను ఖుష్బూ సుందర్ తన సోషల్ మీడియా వేదికగా పంచుకుంది. ఈ రోజు తమ కుటుంబానికి ఎంతో ప్రత్యేకమైనది అని పేర్కొన్న ఖుష్బూ.. ముఖ్యమంత్రి విజయ్‌ను తన ప్రియమైన సోదరుడిగా అభివర్ణించింది. విజయ్‌ను చూడటం ఎల్లప్పుడూ ఉంటుందని. తమ పిల్లలు కూడా విజయ్‌ను చూసి ఎంతో ఆనందించారని, ఆయన ఎంత బిజీ షెడ్యూల్‌లో ఉన్నప్పటికీ ఎప్పటిలాగే ఎంతో ఆప్యాయతతో, చిరునవ్వుతో తమను స్వాగతించారని ఆమె రాసుకొచ్చింది. ఈ సందర్భంగా తమకు ఎంతో విలువైన సమయాన్ని కేటాయించి, ప్రేమను, ఆశీస్సులను అందించినందుకు ముఖ్యమంత్రి విజయ్‌కు ఖుష్బూ తన హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. గతంలో సినీ రంగంలో కలిసి ప్రయాణించిన వీరిద్దరి మధ్య ఉన్న ఆత్మీయ బంధం, విజయ్ ముఖ్యమంత్రి హోదాలో ఉన్నప్పటికీ అలాగే కొనసాగడం అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటోంది. ప్రస్తుతం ఖుష్బూ కుటుంబం విజయ్‌తో దిగిన ఈ ఫోటోలు సామాజిక మాధ్యమాల్లో విపరీతంగా వైరల్ అవుతున్నాయి.

## 'మ్యాజికల్ మే' అంటూ త్రిష పోస్ట్..

# మళ్లీ మొదలైన చర్చ






స్టార్ హీరోయిన్ త్రిష తాజాగా తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో పలు ఫోటోలను అభిమానులతో పంచుకున్నారు. తనకు ఎంతో ఇష్టమైన 'మ్యాజికల్ మే' నెల జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ ప్రత్యేక పోస్ట్ చేశారు.

"40 ఏళ్ల వయసులో 25 ఏళ్ల అమ్మాయిలా కనిపించడం గొప్ప విషయం కాదు. 20 ఏళ్ల యువతులు 40 ఏళ్ల వయసును చూసి భయపడకుండా, ఆ దశ కోసం ఆసక్తిగా ఎదురుచూసేలా చేయడమే నా లక్ష్యం" అంటూ ఆమె చేసిన వ్యాఖ్యలు అభిమానులను ఆకట్టుకున్నాయి.

అయితే 'మ్యాజికల్ మే' అనే క్యాప్షన్ సోషల్ మీడియాలో కొత్త చర్చకు దారితీసింది. కొందరు నెటిజన్లు దీనిని సాధారణ వ్యాఖ్యగా భావిస్తుండగా, మరికొందరు ఆమె వ్యక్తిగత జీవితానికి సంబంధించిన సంకేతంగా విశ్లేషిస్తున్నారు. ముఖ్యంగా నటుడు విజయ్‌తో సంబంధం ఉన్నట్లు గతంలో వచ్చిన ప్రచారాల నేపథ్యంలో ఈ పోస్ట్‌పై రకరకాల చర్చలు సాగుతున్నాయి.

అయితే ఈ ఊహాగానాలపై త్రిష ఎలాంటి స్పందన ఇవ్వలేదు. దీంతో ఆమె పోస్ట్ చుట్టూ సోషల్ మీడియాలో ఆసక్తికర చర్చ కొనసాగుతోంది.

# ఎక్కడైనా టాలెంట్‌తో కొట్టుకొచ్చేస్తాం!



టాలీవుడ్ హీరోయిన్లలు బాలీవుడ్ ఎంట్రీ ఇవ్వడం.. అక్కడి వారు ఇక్కడ తళుక్కుమనడం తెలిసిందే. అలా పాన్ ఇండియా వేదికగా తమ నటన.. అందచందాలతో మెప్పిస్తున్న మన నాయికల్లో కొందరు మరో అడుగు ముందుకేసి హాలీవుడ్ లోనూ మెరుస్తున్నారు. ప్రపంచ సినిమాకు కేరాఫ్ అయిన ఆ పరిశ్రమలో ఇప్పటికే కొంతమంది తమ అదృష్టం పరీక్షించుకోగా.. మరికొందరు అదే బాటలో ఉన్నారు.

ఇప్పటికే డజనుకు పైగా బాలీవుడ్ ప్రాజె లో నటించి ప్రేక్షకుల్లో మంచి ఫాలోయింగ్ తెచ్చుకున్నారు హీరోయిన్ దిశా పటానీ. 'ఎమ్ ధోనీ: ద అన్‌టోల్డ్ స్టోరీ', 'లోఫర్, 'కల్కి 2898 ఏడీ' వంటి చిత్రాల ద్వారా తెలుగు ప్రేక్షకులకూ ఆమె పరిచయమే. ఇప్పుడామె హాలీవుడ్ లోను తన మార్కు చాటడానికి సిద్ధమవుతున్నారు. ' ది పోర్టల్ ఆఫ్ ఫోర్స్' అనే సూపర్ న్యాచురల్ థ్రిల్లర్ లో జెస్సికా పాత్రలో నటిస్తున్నారు. దిశా పటానీ కంటే ముందు కొంతమంది హాలీవుడ్లో మెరిశారు. వారిలో మాజీ మిస్ వరల్డ్ ఐశ్వర్య రాయ్ బచ్చన్ ముందు వరుసలో ఉన్నారు. మణిరత్నం తెరకెక్కించిన 'ఇద్దరు' సినిమాతో తెరంగేట్రం చేసిన ఆమె... ఇటు దక్షిణాదిలో, అటు బాలీవుడ్ లో పలు క్రేజీ ప్రాజెక్టుల్లో నటించి ఆ తర్వాత హాలీవుడ్ లోనూ ఆడుగుపెట్టారు. అక్కడ 'మిస్ట్రెస్ ఆఫ్ ద స్పైసెస్, బ్రైడ్ అండ్ ప్రీజుడైస్', 'పింక్ పాంథర్ 2' వంటి చిత్రాల్లో నటించి విశేష గుర్తింపు పొందారు. మరో మాజీ మిస్ వరల్డ్ ప్రియాంక చోప్రా కూడా బాలీవుడ్ లో కెరీర్ ఆరంభించి ఆ తర్వాత తన మకాన్ని హాలీవుడ్ కు మార్చుకున్నారు. అక్కడ 'బేవాచ్', 'క్వాంటికో', ది మ్యాట్రిక్స్ రిసరెక్షన్స్ , 'బ్లఫ్' వంటి చిత్రాల్లో నటించి మంచి మార్కులు కొట్టేశారు. అలాగే 'సిటాడెల్' వంటి అంతర్జాతీయ సిరీస్ నిర్మాణంలోనూ భాగమయ్యారు. ఇప్పుడు ఆమె రాజమౌళి దర్శకత్వంలో మహేశ్ బాబు నటిస్తున్న తెలుగు చిత్రం 'వారణాసి' తో భారతీయ సినిమాల్లోకి రీ ఎంట్రీ ఇస్తున్నారు. అలాగే ప్రస్తుతం బాలీవుడ్ టాప్ హీరోయిన్లో ఒకరైన దీపికా పదుకొణె కూడా విన్ డీజిల్ కథానాయకుడిగా తెరకెక్కిన 'త్రిపుల్ ఎక్స్. ద రిటర్న్ ఆఫ్ జాండర్ కేజ్' లో నటించారు. అంతేకాకుండా 'హాలీవుడ్ హాల్ ఆఫ్ ఫేమ్'లో స్థానం దక్కించుకున్న తొలి భారతీయురాలిగా ఘనత సాధించారు. విభిన్నమైన పాత్రలను ఎంచు కుంటూ వరుస చిత్రాలతో ప్రేక్షకులను అలరించే ఆలియా భట్ కూడా హాలీవుడ్ యాక్షన్ థ్రిల్లర్ 'హార్ట్ ఆఫ్ ద స్టోన్ లో తళుక్కుమన్నారు. తెలుగులో మంచి ప్రేక్షకాదరణ తెచ్చుకున్న బాలీవుడ్ తారల్లో టబు ఒకరు. ఆమె మీరా నాయర్ తెరకెక్కించిన నేమ్ సేక్, ఆంగ్ లీ రూపొందించిన 'లైఫ్ ఆఫ్ పై' చిత్రాలతో పాటూ హాలీవుడ్ ప్రఖ్యాత దర్శకుల్లో ఒకరైన డెనిస్ వెల్లినువే దర్శకత్వంలో వచ్చిన 'డ్యూన్: ప్రొఫెసీ'లో నటించారు.

# పవన్, అంజనా దేవితో అన్నా లెజినోవా రేర్ ఫోటోలు.

## . వైరల్‌గా మారిన కొణిదెల ఫ్యామిలీ మూమెంట్స్

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ప్రస్తుతం రాజకీయ కార్యక్రమాలతో బిజీగా గడుపుతున్న సంగతి తెలిసిందే. రాష్ట్ర రాజకీయాలతో పాటు తెలంగాణలోనూ పార్టీ విస్తరణపై దృష్టి సారించిన పవన్ కళ్యాణ్, ఇటీవల నిర్వహించిన పలు కార్యక్రమాలతో వార్తల్లో నిలిచారు. అదే సమయంలో రామ్ చరణ్ నటించిన 'పెద్ది' చిత్రానికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేయడం కూడా అభిమానులను ఆకట్టుకుంది. ఇదిలా ఉండగా, పవన్ కళ్యాణ్ సతీమణి అనా లెజినోవా కొణిదెల మరోసారి సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారారు. ఇటీవల సోషల్ మీడియా వేదికల్లో మరింత యాక్టివ్‌గా కనిపిస్తున్న ఆమె, కుటుంబానికి సంబంధించిన అందమైన క్షణాలను అభిమానులతో పంచుకుంటూ ఆకట్టుకుంటున్నారు.

తాజాగా అనా లెజినోవా తన సోషల్ మీడియా ఖాతాలో కొన్ని ప్రత్యేక ఫోటోలను షేర్ చేశారు. అందులో పవన్ కళ్యాణ్‌తో కలిసి దిగిన ఓ సెల్ఫీతో పాటు, తన అత్తయ్య అంజనా దేవితో కలిసి ఉన్న ఆప్యాయమైన చిత్రాలు కూడా ఉన్నాయి. ఈ ఫోటోల్లో కుటుంబ సభ్యుల మధ్య ఉన్న అనుబంధం స్పష్టంగా కనిపించడం అభిమానులను ఆకర్షిస్తోంది. ప్రత్యేకంగా పవన్ కళ్యాణ్, అనా లెజినోవా కలిసి కనిపించిన సెల్ఫీ సోషల్ మీడియాలో వేగంగా వైరల్ అవుతోంది. సాధారణంగా వ్యక్తిగత జీవితాన్ని ఎక్కువగా పబ్లిక్‌లోకి తీసుకురాని ఈ జంట, ఇప్పుడు ఇలాంటి ఫ్యామిలీ ఫోటోల ద్వారా అభిమానులకు అరుదైన క్షణాలను అందించారు.

అలాగే పవన్ కళ్యాణ్ తల్లి అంజనా దేవితో అనా లెజినోవా ఎంతో ఆప్యాయంగా గడిపిన సందర్భాలను కూడా పంచుకోవడంతో అవి కూడా అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. కొణిదెల కుటుంబంలో ఉన్న బలమైన బంధాలను ఈ ఫోటోలు మరోసారి చాటిచెప్పాయని నెటిజన్లు వ్యాఖ్యానిస్తున్నారు. ఈ ఫోటోలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో అభిమానులు పెద్ద ఎత్తున స్పందిస్తున్నారు. "చాలా అందమైన కుటుంబం", "పవన్ గారి ఫ్యామిలీ బాండింగ్ అద్భుతం", "అంజనా దేవి గారితో అన్నా గారి అనుబంధం చూడముచ్చటగా ఉంది" అంటూ కామెంట్లు చేస్తున్నారు. రాజకీయాలు, సినిమాలతో ఎప్పుడూ బిజీగా



ఉండే పవన్ కళ్యాణ్ కుటుంబానికి సంబంధించిన ఇలాంటి అరుదైన క్షణాలు బయటకు రావడం అభిమానులకు ప్రత్యేక ఆనందాన్ని కలిగిస్తోంది. ప్రస్తుతం ఈ ఫోటోలు సోషల్ మీడియాలో విస్తృతంగా షేర్ అవుతూ వైరల్‌గా మారాయి.

# 'పెద్ది' విడుదల వేళ.. రామ్ చరణ్‌కు పవన్ ఆశీస్సులు



మెగా పవర్‌స్టార్ రామ్ చరణ్ , స్టార్ డైరెక్టర్ బుచ్చిబాబు సానా కాంబినేషన్‌లో వస్తున్న మోస్ట్ అవేటెడ్ పాన్ ఇండియా ప్రాజెక్ట్ 'పెద్ది' . ఈ సినిమాపై అటు మెగా అభిమానుల్లో, ఇటు ఇండస్ట్రీ వర్గాల్లో ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. జూన్ 4న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదలయ్యేందుకు ముస్తాబైంది. జూన్ 3 నుంచే ప్రీమియర్స్ పడనున్నాయి. ఈ నేపథ్యంలో.. 'పవన్ కళ్యాణ్ క్రియేటివ్ వర్క్స్' ఈ చిత్ర బృందానికి, రామ్ చరణ్‌కు అత్యంత ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలుపుతూ.. ఒక అదిరిపోయే వీడియో గ్లింప్స్‌ను సోషల్ మీడియా వేదికగా షేర్ చేసింది. కొండగట్టు అంజన్న భక్తుడైన పవన్ కళ్యాణ్ .. చరణ్ నటిస్తున్న ఈ సినిమాకు ఆ హనుమంతుడి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా చేసిన ట్వీట్‌లో 'రామ్ చరణ్' అనే పేరు వెనుక ఉన్న ఆధ్యాత్మిక అంతరార్థాన్ని ఎంతో అద్భుతంగా వివరించారు. "రామ్ చరణ్ అనే పేరు కేవలం ఒక పేరు మాత్రమే కాదు.. అది భగవంతుడైన శ్రీరాముడి పాదపద్మాలకు భక్తితో, శరణాగతితో ముడిపడి ఉన్న పవిత్ర నామం. భక్తి, శక్తి, సమర్పణకు నిలువెత్తు రూపమైన ఆ ఆంజనేయ స్వామితో కనెక్ట్ అయి ఉండే పేరు" అని పేర్కొన్నారు. కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆశీస్సులతో 'పెద్ది' చిత్ర నిర్మాణంలో ఎదురయ్యే ఎలాంటి ఆటంకాలైనా తొలగిపోయి, ఈ సినిమా ఘన విజయం సాధించాలని.. ప్రపంచవ్యాప్తంగా




ఉన్న ప్రేక్షకుల ప్రేమను ఈ చిత్రం సొంతం చేసుకోవాలని ఆకాంక్షిస్తూ 'జై భజరంగ భళి' అంటూ.. పవన్ కళ్యాణ్ క్రియేటివ్ వర్క్స్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసింది.

ఇక షేర్ చేసిన వీడియో గ్లింప్స్ విషయానికి వస్తే.. రామ్ చరణ్ కెరీర్‌లోని బెస్ట్ మాస్, యాక్షన్ సీన్స్‌తో పాటు, ఆయన చిన్నప్పటి రేర్ పిక్, అలాగే అంజన్న భక్తిభావం ఉట్టిపడేలా హనుమాన్ చాలీసా బ్యాక్‌గ్రౌండ్ స్కోర్‌తో వీడియోను అత్యంత పవర్‌ఫుల్‌గా డిజైన్ చేశారు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సంయుక్త సమర్పణలో వృద్ధి సినిమాస్ నిర్మిస్తోన్న ఈ చిత్రానికి ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. పవన్ కళ్యాన్ నుంచి అబ్బాయి సినిమాకు ఇలాంటి సాలిడ్ సపోర్ట్, డివైన్ బ్లెస్సింగ్స్ రావడం మెగా ఫ్యాన్స్‌ను ఫుల్ ఖుషీ చేస్తోంది.

ఆరోగ్య ధాత్రి

గురువారం



# వేప ఆకులు వేసిన నీటితో స్నానం చేస్తే ఎన్ని ప్రయోజనాలో తెలుసా?

గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు స్నానం చేసేటప్పుడు ఆ నీళ్లలో వేప ఆకులు వేస్తారు. లేదంటే వేప ఆకులను నీటిలో మరిగించి.. ఆ నీటితో స్నానం చేస్తారు. ఇలా చేయడం ద్వారా ఆరోగ్యానికి మేలు జరుగుతుంది. ఆ మేలు ఏంటో తెలుగు గనుకే పెద్దలు ఇలా స్నానం చేసేవారు. వాస్తవానికి వేప ఆకులు, బెరడు, పువ్వు, కాయలు సహా చెట్టులోని అణువణువూ ఔషధ గుణాలు కలిగి ఉంటుంది. వేపలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరానికి హానీకరమైన ఫ్రీ రాడికల్స్‌తో పోరాడుతాయి. రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తుంది. వేప మంచి యాంటీ బ్యాక్టీరియల్ ఏజెంట్‌గా పని చేస్తుంది. అందుకే వేప నీళ్లతో స్నానం చేయడం వల్ల స్కిన్ ఇన్‌ఫెక్షన్ తగ్గుతుంది.

వేప నీటిలో స్నానం చేయడం వల్ల కలిగే ప్రయోజనాలు..

### మొటిమలు:

వేప ఆకు నీళ్లతో స్నానం చేస్తే మొటిమల సమస్య తొలగిపోయి ముఖం మెరుస్తుంది. మొటిమల వల్ల ఏర్పడే మచ్చలు సైతం తొలగిపోతాయి. వేప ఆకు నీటితో ముఖాన్ని కడుక్కోవడం వల్ల ముఖానికి సహజమైన మెరుపు వస్తుంది. వేప ఆకులను పేస్ట్‌లా చేసి 2 స్పూన్ల పెరుగుతో కలిపి.. ఆ పేస్ట్‌ను ముఖంపై అప్లై చేస్తే నల్ల మచ్చలన్నీ తొలగిపోతాయి.

### కళ్ళకు ప్రయోజనాలు:

కంటిలో ఏదైనా ఇన్ఫెక్షన్ లేదా మంట ఉంటే వేప ఆకు నీరు ఈ సమస్యలను నయం చేస్తుంది. వేప ఆకు నీళ్లతో తలస్నానం చేసి కళ్లు కడుక్కుంటే ఇన్ఫెక్షన్, కళ్లు ఎర్రబడడం, కంటి వాపు వంటి సమస్యలు నయమవుతాయి.



### చుండ్రు సమస్యకు చెక్:

చుండ్రు బాధితులకు కూడా వేప ఉపయోగపడుతుంది. వేప నీటితో తలస్నానం చేయడం వల్ల చుండ్రు తొలగిపోయి జుట్టు ఆరోగ్యంగా ఉంటుంది. వారానికోసారి వేప ఆకు నీటితో తలస్నానం చేస్తే చుండ్రు పోతుంది. వేప ఆకు నీటిని వాడేటప్పుడు షాంపూ వాడకపోవడమే మంచిది.

### చెమట:

కొందరికి విపరీతంగా చెమట పడుతుంది. ఫలితంగా చెమట వాసన వస్తుంది. దీనికి కారణం శరీరంలో ఉత్పత్తి అయ్యే బ్యాక్టీరియా. అలాంటి పరిస్థితుల్లో వేపపూతతో స్నానం చేయడం మంచిది. ఇలా చేయడం వల్ల చెమట దుర్వాసన పోతుంది.


# పురుషులు ఈ ఫుడ్స్ తింటే ఇక రచ్చ రచ్చే..!

ప్రస్తుత కాలంలో జీవనశైలి, ఆహారపు అలవాట్లు పురుషుల ఆరోగ్యాన్ని ఎక్కువగా ప్రభావితం చేస్తున్నాయి. ముఖ్యంగా అనారోగ్యకరమైన ఆహారం తీసుకోవడం వల్ల నపుంసకత్వ సమస్య పురుషులను వేధిస్తోంది. వ్యాయామం లేకపోవడం, మద్యం, ధూమపానం, సరైన ఆహారం తీసుకోకపోవడం కూడా వంధ్యత్వానికి ప్రధాన కారణాలు. పురుషులలో సంతానలేమి సమస్యను అధిగమించాలంటే ఆరోగ్యకరమైన జీవనశైలి, ఆహారం పాటించాలి. రోజువారీ ఒత్తిడి, హార్మోన్ల అసమతుల్యత లిబిడో కోల్పోవడానికి, లైంగిక ఆసక్తి తగ్గడానికి కారణమవుతుంది. అందుకే, లిబిడో పెంచుకోవడానికి కొందరు మార్కెట్‌లో లభించే ఖరీదైన ఉత్పత్తులను ఆశ్రయిస్తారు. కానీ, సహజమైన ఆహారాలను తీసుకోవడం ద్వారా పురుషులు సంతానలేమి సమస్యను అధిగమించవచ్చు. వీర్య కణాల సంఖ్యను పెంచి లైంగిక ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవచ్చు. వైద్య ఆరోగ్య నిపుణుల ప్రకారం.. పురుషులలో లిబిడో సామర్థ్యాన్ని పెంచే 5 ఉత్తమ ఆహారాల గురించి మనం తెలుసుకుందాం..



### మునగ:

లైంగిక కోరికలు, లిబిడో, అంగస్తంభన వంటి అనేక సమస్యలతో బాధపడేవారికి మునగ దివ్యౌషధంగా పని చేస్తుంది. ఐరోపా, ఈజిప్టులో పురుషులు తమ లైంగిక సామర్థ్యాన్ని పెంచుకోవడానికి జాజికాయను ఉపయోగించేవారు. మునగ కాయలు, మునగ ఆకు తో కూర వండుకుని గానీ, ఇతర మార్గాల్లో గానీ తింటే మేలు జరుగుతుంది.




### అరటిపండు:

పురుషులు ప్రతిరోజూ అరటిపండు తినాలి. అరటిపండ్లలో విటమిన్ ఎ, సి, బి1, ప్రొటీన్లు, మెగ్నీషియం పుష్కలంగా ఉన్నాయి. ఈ పోషకాలన్నీ స్పెర్మ్ కౌంట్‌ను పెంచడంలో, వాటి నాణ్యతను మెరుగుపరచడంలో ప్రభావవంతంగా ఉంటాయి. బిడ్డ కోసం ప్రయత్నించే పురుషులు కనీసం రోజూ ఒక అరటిపండు తినాలి.



### డార్క్ చాక్లెట్, బ్లాక్ కాఫీ:

పురుషులు తమ లైంగిక శక్తిని పెంచుకోవడానికి తప్పకుండా డార్క్ చాక్లెట్, బ్లాక్ కాఫీని తీసుకోవాలి. ఈ రెండూ పురుషులను అనేక వ్యాధుల నుండి రక్షిస్తాయి. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. బ్లాక్ కాఫీ, డార్క్ చాక్లెట్ వినియోగం పురుషులలో లైంగిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. నిజానికి చాక్లెట్‌లోని కోకో శరీరంలో రక్త ప్రసరణను మెరుగుపరిచే యాంటీఆక్సిడెంట్లను కలిగి ఉంటుంది. అందుకే దీనిని తినడం వలన ప్రయోజనం చేకూరుతుంది.



### వెల్లుల్లి:

పురుషులలో నపుంసకత్వానికి చికిత్స చేయడంలో వెల్లుల్లి చాలా ప్రభావవంతంగా పనిచేస్తుంది. ఇందులోని బి6, సెలీనియం రెండూ పురుషులలో లిబిడోను పెంచడానికి సహాయపడతాయి. వెల్లుల్లి జననాంగాలకు రక్త ప్రసరణను పెంచుతుంది. తద్వారా సంతానోత్పత్తి సులభంగా జరగడానికి సహాయపడుతుంది.



### ఆకు కూరలు:

సూపర్ ఫుడ్స్‌లో ఆకు కూరలు ఒకటి. ఆకు కూరలు శరీరంలో రక్త ప్రసరణను మెరుగుపరుస్తాయి. గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. పురుషుల లైంగిక సామర్థ్యాన్ని కూడా పెంచుతాయి. అందుకే వారానికి కనీసం మూడుసార్లైనా ఆకు కూరలు తినాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు.



### టొమాటో:

నపుంసకత్వం ఉన్న పురుషులలో లైకోపీన్ తక్కువగా ఉంటుంది. ఇది స్పెర్మ్ కౌంట్, లైంగిక సమర్థ్యాన్ని ప్రభావితం చేస్తుంది. సంతాన సమస్యలు ఎదుర్కొంటున్న వారు తమ ఆహారంలో టమోటాలను చేర్చుకోవాలి. ఇందులో మంచి యాంటీ ఆక్సిడెంట్ గుణాలు ఉన్నాయి. ఇందులో లైకోపీన్ అధిక మొత్తంలో ఉంటుంది. టొమాటోలు లైంగిక సమస్యలను దూరం చేయడంలో చాలా ఎఫెక్టివ్‌గా పనిచేస్తాయి.





# వాల్నట్స్ లేక బాదం గింజలు..

## రెండింటిలో ఆరోగ్యానికి ఏవి ఎక్కువ మేలు చేస్తాయంటే..!

డ్రై ఫ్రూట్స్ ఆరోగ్యానికి చాలా మంచివి. ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు ఫాలో అయ్యేవారు రోజులో ఏదో ఒక సమయంలో తప్పనిసరిగా డ్రై ఫ్రూట్స్ తింటూ ఉంటారు. వీటిలో ముఖ్యంగా వాల్నట్స్ కు, బాదం గింజలకు చాలా ఆదరణ ఉంది. రాత్రి సమయంలో నానబెట్టిన వాల్నట్స్ లేదా బాదం గింజలు తింటే బోలెడు ఆరోగ్య ప్రయోజనాలు చేకూరతాయని ఆహార నిపుణులు కూడా చెబుతారు. అయితే ఈ రెండింటిలో ఏది బెస్ట్? ఆరోగ్యానికి ఏది ఎక్కువ లాభాలు చేకూరుస్తుంది? తెలుసుకుంటే..

### పోషకాలు..

వాల్నట్స్ లో ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. వీటిలో అల్ఫా-లినోలెనిక్ యాసిడ్ ఉంటుంది. ఇది వాపును తగ్గించడం, గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడంలో పనిచేస్తుంది. బాదంలో మోనోశాచురేటెడ్ కొవ్వులు ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యానికి మంచివి. ఈ కొవ్వులు అసంతృప్త కొవ్వులు, ఇవి శరీరంలో ఆరోగ్యకరమైన కొలెస్ట్రాల్ పెంచి చెడు కొలెస్ట్రాల్ తగ్గించడంలో సహాయపడతాయి.

### విటమిన్లు, ఖనిజాలు..

వాల్నట్స్ లో మాంగనీస్, కాపర్, ఫాస్పరస్ వంటి ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. వీటిలో విటమిన్-బి6 కూడా ఉంటుంది. ఇది మెదడు ఆరోగ్యానికి, మెదడు చురుగ్గా పనిచేయడంలో కీలకపాత్రపోషిస్తుంది.

బాదంలో విటమిన్-ఇ కంటెంట్ ఎక్కువగా ఉంటుంది. ఇది శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్. ఆక్సీకరణ నష్టం నుండి కణాలను రక్షించడంలో సహాయపడుతుంది. రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది.

### కేలరీలు..

వాల్నట్స్ లో బాదం పప్పు కంటే ఎక్కువ కొవ్వు ఉంటుంది. అయితే ఇవన్నీ ఆరోగ్యకరమైన కొవ్వులు. 30గ్రాముల వాల్నట్స్ లో 2.5 గ్రాముల ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ తో సహా 18 గ్రాముల కొవ్వు ఉంటుంది.

బాదం పప్పులో 30 గ్రాముల బాదం పప్పులో 14గ్రాముల కొవ్వు ఉంటుంది. ఇందులో ఎక్కువగా మోనోశాచురేటెడ్ కొవ్వులు అధికంగా ఉంటాయి. కనీసం రోజుకు రెండు గింజలు తిన్నా మంచి ఫలితాలు ఉంటాయి.

### ప్రయోజనాలు..

వాల్నట్స్ లో ఉండే ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్ లు శోథ నిరోధక లక్షణాలు కలిగి ఉంటాయి. కీళ్లనొప్పులను తగ్గించడంలో సహాయపడతాయి. వీటిలో పాలీఫెనోలిక్ సమ్మేళనాలు అధికంగా ఉండటం వల్ల మెదడు ఆరోగ్యానికి కూడా సహకరిస్తాయి. న్యూరోడెజెనరేటివ్ వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి.

బాదంలో విటమిన్-ఇ కంటెంట్ ఎక్కువ. ఆరోగ్యకరమైన జుట్టు, చర్మానికి ఇది చాలా అవసరం. బరువు నిర్వహణలో కూడా బాదం సహాయపడుతుంది. బరువు తగ్గడానికి బాదం తింటే మంచిది. రక్తంలో చక్కెర స్థాయిలు నియంత్రించడంలో బాదం ప్రభావవంతంగా ఉంటుంది. కాబట్టి వాల్నట్స్, బాదం తో వేటి ప్రయోజనాలు వాటికి వేర్వేరుగా ఉన్నాయి. అవసరాన్ని బట్టి అవి తీసుకోవచ్చు.

(నోట్: ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. ఆరోగ్య నిపుణుల సలహాల మేరకు అందించడం జరుగుతుంది. ఏదైనా సందేహాలు ఉంటే వైద్య నిపుణులను సంప్రదించండి.)

# పొట్ట ఆరోగ్యం పదిలం!




రోగ నిరోధక వ్యవస్థ బలంగా ఉండాలంటే పొట్ట ఆరోగ్యం బాగా ఉండాలి. కాబట్టి, ఏది పడితే అది పొట్టలో వేసేసుకోకుండా.. జీర్ణవ్యవస్థ సంక్షేమం కోసం కొన్ని ఆరోగ్యకరమైన అలవాట్లను ఎంచుకోవాలి. ఫైబర్ సమృద్ధిగా ఉన్నవి, ప్రొబయోటిక్ పదార్థాలను భోజనంలో భాగం చేసుకోవాలి. వీటివల్ల పొట్టలో మంచి బ్యాక్టీరియా అభివృద్ధి చెందుతుంది.

మొరంగడ్డ, పాలకూర, బీట్‌రూట్, క్యారట్ లాంటివి పొట్టకు మంచి చేసే ఫైబర్ గనులు. తాజా పండ్లలో కూడా ఫైబర్ ఎక్కువే. ధాన్యం కూడా బాగా మరాడించినవి కాకుండా ముతకవాటిని ఎంచుకోవాలి. యోగర్ట్, పెరుగు లాంటి ప్రొబయోటిక్ పదార్థాలు కూడా పొట్టలో బ్యాక్టీరియాకు మంచి మిత్రులు.

వ్యాయామం శరీరాన్ని మాత్రమే కాదు పొట్టను కూడా ఆరోగ్యంగా ఉంచుతుంది. ఇక అతిగా మద్యం తాగడం శరీరానికి మాత్రమే కాదు, పొట్టలోని మంచి సూక్ష్మజీవులకూ చెరుపు చేస్తుంది. కాబట్టి, మద్యపానానికి దూరంగా ఉండటం మంచిది. మన ఆరోగ్యం పొట్ట- మెదడు అనుసంధానం మీద ఆధారపడి ఉంటుంది.

అందుకే పొట్టను రెండో మెదడు అంటారు. అందువల్ల మానసిక ఒత్తిడిని దరిచేరనీయకూడదు. మల విసర్జన క్రమంలో మార్పులు, అసాధారణంగా బరువు తగ్గడం మలద్వారం నుంచి రక్తం పడుతున్నదంటే పొట్ట ఆరోగ్యంగా లేనట్టే. రోగ నిర్ధారణ, తగిన చికిత్స కోసం సంబంధిత వైద్యులను సంప్రదించాలి.

# మద్యంలో సోడా కలుపుకుని తాగితే ఎంత ప్రమాదమో మీకు తెలుసా?



మద్యం తాగే వారికి దేశంలో కొదవే లేదు. రోడ్లపై ఎక్కడా చూసిన మద్యం ప్రియులు కనిపిస్తుంటాయి. దాన్ని తాగటం ఆరోగ్యానికి ఎంతో ప్రమాదం అని తెలిసినా క్యూలో నిలబడి మరీ పెద్ద యుద్ధం చేసి వాటిని సాధిస్తారు. వీకెండ్‌లో తాగే వారు కొంతమంది అయితే రోజూ తాగే వారు మరికొంతమంది. అయితే ఇప్పుడు వీరి గురించి ఎందుకు అనుకుంటున్నారా?. అక్కడే ఉంది విషయం. చాలా మంది మద్యం తాగే సమయంలో మంచినీరు, కూల్ డ్రింక్స్ లేదా సోడా కలుపుకుని తాగుతుంటారు. అయితే సోడా కలుపుకుని తాగడం వల్ల మద్యం ప్రియులకు సాధారణంగా వచ్చే అనారోగ్యాలతోపాటు మరికొని ఇతర సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. అవి ఏంటో ఇప్పుడు చూద్దాం..

### మద్యం, సోడా రెండూ మిక్స్ చేస్తే డేంజర్..

మద్యం, సోడా రెండూ మిక్స్ చేసి తాగడం వల్ల మూత్రపిండాలపై ప్రభావం ఉంటుంది. కిడ్నీలపై ఒత్తిడిని పెరిగి దీర్ఘకాలంలో అనేక వ్యాధులకు దారి తీయవచ్చు. అలాగే కాలేయంపై ఒత్తిడి పెరిగి దెబ్బతినే ప్రమాదం ఉంది. అలా జరిగితే మనం చాలా నష్టపోవాల్సి ఉంటుంది. ముఖ్యంగా మెదడుకు నష్టం కలుగుతుంది. రెండూ కలిపి అధిక మొత్తంలో తాగే వారికి మెదడు కణాలు నాశనం అయ్యే ప్రమాదం ఉంది. అలాగే మెదడుకు సంబంధించిన అనేక సమస్యలు తలెత్తుతాయి. సోడాలోని ఆమ్లాలు, కార్బొనేషన్ జీర్ణవ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపిస్తాయి. దీని వల్ల ఆమ్లత్వం, అల్సర్స్, అజీర్తి, గ్యాస్ వంటి పలు రకాల సమస్యలు ఏర్పడే అవకాశం ఉందని వైద్యులు చెప్తున్నారు.

అలాగే రెగ్యులర్‌గా మద్యం పీపాలు పీపాలు లాగిస్తే అది గుండెపై తీవ్ర ప్రభావం చూపుతుంది. సోడాలో ఉండే సోడియం రక్తపోటును పెంచే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. దీని వల్ల దీర్ఘకాలంలో గుండెకు సంబంధించిన పలు రకాల సమస్యలు ఎదురవుతాయి. ఎక్కువగా ఆల్కహాల్‌లో సోడా కలిపి తాగితే కాలేయం దెబ్బతింటుంది. మరో విషయం ఏంటంటే.. సోడాలోని ఫాస్ఫోరిక్ ఆమ్లం మానవ శరీరంలోని కాల్షియంను తగ్గిస్తుంది. దీని వల్ల ఎముకలు బలహీనపడతాయి. దీంతో చిన్నచిన్న ప్రమాదాలకే త్వరగా విరిగిపోయే ప్రమాదం ఉంది.

# నానబెట్టిన బాదం తిని తొక్కలు పడేస్తుంటారా?


ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు ఉన్న చాలామంది ఉదయాన్నే నానబెట్టిన బాదం పప్పు తినడంలో తమ రోజును ప్రారంభిస్తారు. బాదంపప్పును నానబెట్టి, తొక్క తీసిన తర్వాత తినడం అందరికీ అలవాటు. అయితే బాదం పప్పులో ఉండే పోషకాలే బాదం తొక్కల్లో కూడా ఉన్నాయనే విషయం చాలా ఆశ్చర్యం కలిగిస్తోంది. బాదంపప్పుల మాదిరిగానే ఈ తొక్కలలో విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు ఉంటాయట. ఇవి చాలా రకాలుగా ఆరోగ్యానికి మేలు చేస్తాయట. బాదం యొక్క తొక్కలో ఫైటిక్ యాసిడ్ అనే రసాయనం ఉండవచ్చు. ఇది ఆరోగ్యానికి హానికరం. అందుకే వీటిని నానబెట్టి తింటారు. అయితే బాదంను నానబెట్టినప్పుడు ఈ ఫైటిక్ యాసిడ్ పోతుంది. దీనివల్ల బాదం పప్పునే కాకుండా బాదం తొక్కలు కూడా తినవచ్చని అంటున్నారు. ఈ బాదం తొక్కలను ఎలా ఉపయోగించుకోవాలంటే..

### ప్రేగు కదలికలు..

బాదం తొక్కలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది ప్రేగులలో మంచి బ్యాక్టీరియాను ప్రోత్సహిస్తుంది, ఫ్లేవనాయిడ్లను కలిగి ఉంటుంది. ఎండిన బాదం తొక్కలను అవిసె గింజలు, పుచ్చకాయ గింజలు, పంచదార లేదా బెల్లంతో కలిపి పొడిచేసి నిల్వచేసుకోవాలి. దీన్ని వేడి పాలతో ప్రోటీన్ పౌడర్ లాగా కలిపి తినవచ్చు. ఇది ప్రేగు కదలికలను సులభతరం చేయడంలో సహాయపడుతుంది.

### హెయిర్ మాస్క్..

బాదం తొక్కలతో హెయిర్ మాస్క్ చేసుకోవడం చాలా ఈజీ.. ఈ హెయిర్ మాస్క్‌ను తయారు చేయడానికి,



½ కప్పు బాదం తొక్కలను తీసుకుని 1 గుడ్డు, 1 టేబుల్ స్పూన్ కొబ్బరి నూనె, 2 టేబుల్ స్పూన్ల అలోవెరా జెల్, కొద్దిగా తేనె వేసి కలపాలి. ఈ మిశ్రమాన్ని ఫిల్టర్ చేసి జుట్టుకు అప్లై చేయాలి. ఇది హెయిర్ స్పా ట్రీట్మెంట్ లాగా పనిచేస్తుంది. ఎందుకంటే ఇందులో విటమిన్ ఇ గుణాలు పుష్కలంగా ఉంటాయి.

### స్నాక్స్..

1 కప్పు బాదం తొక్కలను తీసుకుని వాటిని బాగా కడిగి ఎండలో ఆరనివ్వాలి. తరువాత ఒక గిన్నె తీసుకొని 1 టేబుల్ స్పూన్ ఆలివ్ ఆయిల్, 1 టీస్పూన్ వెల్లుల్లి పొడి, 1 టీస్పూన్ ఉల్లిపాయ పొడి,½ టీస్పూన్ మిరపకాయ, ఉప్పు, మిరియాల పొడి వేసి బాగా కలపాలి. ఎండిన బాదం తొక్కలను ఇందులో కలపాలి. దీన్ని 5-10 నిముషాలు కరకరలాడే వరకు బేక్ చేసి తర్వాత డబ్బాలో నిల్వ చేసుకోవాలి. వీటిని ఎప్పుడైనా తినవచ్చు.

నోట్: ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. ఆరోగ్య నిపుణుల సలహాల మేరకు అందించడం జరుగుతుంది. ఏదైనా సందేహాలు ఉంటే వైద్య నిపుణులను సంప్రదించండి.)

# పాలలో ఇవి అస్సలు కలుపగూడదు.. కలిపితే ఆరోగ్యం దెబ్బతిన్నట్టే..!

పాలు ఆరోగ్యానికి మంచివి..! అయితే ఈ మాట ఒకప్పటి స్వచ్ఛమైన పాలకు మాత్రమే వర్తిస్తుంది. ఇప్పటి ప్రిజర్వ్‌డ్ పాలను ఆరోగ్యానికి మంచివి అనలేము. ఎందుకంటే ఈ ప్రిజర్వ్‌డ్ పాలతో కొత్తకొత్త వ్యాధులు పుట్టుకొస్తున్నాయి. ఈ ప్రిజర్వ్‌డ్ పాలే ఆరోగ్యానికి మంచివి కాదంటే.. ఈ పాలలో రుచి, తీయదనం కోసం కొందరు వాటికి చక్కెర, బెల్లం, తేనె లాంటివి కలిపి తీసుకుంటుంటారు. వివిధ రకాల పొడులు కలుపుతారు. అయితే పాలల్లో ఇలాంటివి కలుపుకోవడంవల్ల ఆరోగ్యానికి మరింత ముప్పు వాటిల్లుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. మరి పాలలో కలుపగూడని ఆ పదార్థాలేమిటో ఇప్పుడు చూద్దాం..

### చక్కెర

పాలు తాగే వాళ్లలో చాలామంది అందులో చక్కెర కలుపుకుంటారు. పిల్లలకు కూడా పాలల్లో పంచదార కలిపి తాగిస్తారు. కానీ ఇది ప్రమాదకరం అంటున్నారు ఆరోగ్య నిపుణులు. పాలల్లో పంచదార కలిపితే కేలరీలు మరింత పెరుతాయట. దాంతో ఆ పాలు తాగితే బరువు పెరుగుతారు. ఈ విషయం చాలా మందికి తెలియదు. అందుకే పంచదార కలిపి పాలు తాగుతారు. పాలు, పంచదార కలయిక జీర్ణక్రియపై కూడా ప్రభావం చూపుతుందట. ఎసిడిటీ, మల బద్ధకం, డయేరియా, పైల్స్ లాంటి సమస్యలు వస్తాయట.

### చాక్లెట్ సిరప్

పాల రుచిని పెంచడానికి కొందరు చాక్లెట్ సిరప్ కలుపుకుంటారు. అయితే పాలల్లో చాక్లెట్ సిరప్ కలిపి



తాగడం వల్ల శరీరంలో రిఫైన్ చేయని కొవ్వులు పెరుగుతాయి. ఇది కూడా బరువు పెరగడానికి, రక్తంలో షుగర్ లెవల్స్ పెరగడానికి కారణమవుతుంది. పలురకాల అనారోగ్య సమస్యలకు దారితీస్తుంది.

### కెఫిన్‌జి

చాలామంది పాలతో టీ లేదా కాఫీ పౌడర్ కలిపి తాగుతారు. అది కూడా ఆరోగ్యానికి హానికరమే అంటున్నారు ఆరోగ్య నిపుణులు. కెఫిన్ పాలలో కలిపితే పాలలో పోషకాలను శరీరానికి అందకుండా చేస్తుంది. కెఫిన్ కారణంగా నిద్ర లేమి, హార్ట్ బీట్ పెరగడం, జీర్ణ సంబంధ సమస్యలు తలెత్తే అవకాశం ఉంది.

### కృత్రిమ స్వీటెనర్స్

ఇక పాలలో తీపి పెరగడానికి కొందరు కృత్రిమ స్వీటెనర్లు వాడతారు. కానీ ఇవి చక్కెరకన్నా ప్రమాదకరమని పలు అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. కృత్రిమ స్వీటెనర్స్ కలపడం వల్ల వేగంగా బరువు పెరిగే ప్రమాదం ఉంది. కొవ్వులు పెరుగుతాయి. జీర్ణ సంబంధ సమస్యలు తలెత్తుతాయి.



# రైతుల కన్నీటి గాథపై కలెక్టర్‌కు ఫోన్ చేసిన ఎర్రబెల్లి

- పాలకుర్తి మార్కెట్ యార్డులో ధాన్యం దుస్థితి పరిశీలన
- దమ్ముంటే కాంగ్రెస్ మంత్రులు యార్డుకు వచ్చి రైతుల బాధలు చూడాలి
- కొనుగోళ్లు వేగవంతం చేసి బోనస్ విడుదల చేయాలని డిమాండ్





పాలకుర్తి, నేటిధాత్రి:
అకాల వర్షాలతో ధాన్యం తడిసి, కొనుగోళ్లు మందగించి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులకు అండగా నిలుస్తూ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాలకుర్తి మండల కేంద్రంలోని చాకలి ఐలమ్మ మార్కెట్ యార్డును సందర్శించారు. రైతుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని, అక్కడి పరిస్థితులను పరిశీలించిన ఆయన వెంటనే జనగామ జిల్లా కలెక్టర్‌కు ఫోన్ చేసి రైతుల బాధలను వివరించారు.
పాలకుర్తి నియోజకవర్గంలోని పలు గ్రామాల రైతులు వారం రోజులుగా మార్కెట్ యార్డుల్లో పడిగాపులు కాస్తూ, ధాన్యం కొనుగోళ్ల కోసం ఎదురుచూస్తున్నారని ఎర్రబెల్లి దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన స్వయంగా యార్డుకు చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. అకాల వర్షాలతో తడిసిన ధాన్యం రక్షణకు తగిన చర్యలు లేకపోవడం, సంచుల కొరత, లారీల కొరత కారణంగా కొనుగోళ్లు నిలిచిపోవడం వంటి సమస్యలను రైతులు ఆయనకు వివరించారు.

### "రైతు వ్యతిరేక ప్రభుత్వంగా కాంగ్రెస్ మారింది"

ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన ఎర్రబెల్లి దయాకర్ రావు కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. రైతులకు అవసరమైన సమయంలో విత్తనాలు, ఎరువులు అందించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. సకాలంలో రైతుబంధు ఇవ్వకపోవడమే కాకుండా, పండించిన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేసే పరిస్థితి కూడా లేదని మండిపడ్డారు. "ఆరుగాలం కష్టపడి పండించిన పంటను అమ్ముకోవడానికి రైతులు యార్డుల చుట్టూ తిరుగుతున్నారు. వారం రోజులుగా కొనుగోళ్లు జరగక ధాన్యం రోడ్లపైనే ఉండిపోయింది. వర్షాలు పడటంతో రైతుల కష్టం నేలపాలవుతోంది. అయినా ప్రభుత్వం స్పందించడం లేదు" అని విమర్శించారు.

### కలెక్టర్‌కు ఫోన్.. తక్షణ చర్యలకు విజ్ఞప్తి

యార్డులో రైతుల నుంచి సమస్యలు తెలుసుకున్న అనంతరం ఎర్రబెల్లి దయాకర్ రావు జనగామ జిల్లా కలెక్టర్‌కు ఫోన్ చేసి పరిస్థితిని వివరించారు. మార్కెట్ యార్డులో సంచుల కొరత, లారీల కొరత కారణంగా ధాన్యం కొనుగోళ్లు ఆలస్యం అవుతున్నాయని, రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని తెలియజేశారు. వెంటనే అవసరమైన ఏర్పాట్లు చేసి కొనుగోళ్లు వేగవంతం చేయాలని కోరారు.

### "బోనస్ ఇస్తామన్న హామీ ఏమైంది?"

ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన రైతు డిక్లరేషన్‌ను గుర్తు చేసిన ఎర్రబెల్లి, ప్రతి పంటకు బోనస్ ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఇప్పుడు ఆ హామీని విస్మరించిందని ఆరోపించారు. గత యాసంగి సీజన్‌కు సంబంధించిన బోనస్‌ను ఇప్పటికీ విడుదల చేయకపోవడం రైతులను మోసం చేసినట్టేనని అన్నారు.
"ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీలు ఇప్పుడు గుర్తుకురావడం లేదా? బోనస్ ఇస్తామన్నారు, రైతుబంధు ఇస్తామన్నారు, మద్దతు ధరకు కొనుగోలు చేస్తామన్నారు. కానీ ఒక్క హామీ కూడా అమలు కావడం లేదు" అని ప్రశ్నించారు.

### "దమ్ముంటే మంత్రులు యార్డులకు రావాలి"

రైతుల ఇబ్బందులు తెలుసుకోవాలంటే కాంగ్రెస్ మంత్రులు తమ కార్యాలయాల్లో కూర్చోకుండా నేరుగా మార్కెట్ యార్డులకు రావాలని ఎర్రబెల్లి సవాల్ విసిరారు. కష్టాల్లో ఉన్న రైతులను పరామర్శించి, వారి సమస్యలకు పరిష్కారం చూపే బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.
"దమ్ముంటే కాంగ్రెస్ మంత్రులు మార్కెట్ యార్డులను సందర్శించి రైతుల పరిస్థితిని చూడాలి. రైతుల పట్ల చిత్తశుద్ధి ఉంటే వెంటనే కొనుగోళ్లు వేగవంతం చేసి, బోనస్ విడుదల చేసి, రైతుబంధు బకాయిలు చెల్లించాలి" అని డిమాండ్ చేశారు.

### రైతులకు తక్షణ ఉపశమనం కల్పించాలి

రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మార్కెట్ యార్డుల్లో అదనపు సిబ్బందిని నియమించి, అవసరమైన సంచులు, రవాణా వాహనాలు అందుబాటులో ఉంచి ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని ఎర్రబెల్లి దయాకర్ రావు డిమాండ్ చేశారు. రైతుల కష్టం వృథా కాకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని, లేకపోతే రైతాంగం తరపున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.

## ప్రపంచ సైకిల్ దినోత్సవం వేళ

# వరంగల్‌లో ఘన సైకిల్ ర్యాలీ


**ఆరోగ్యం-పర్యావరణ పరిరక్షణకు సైక్లింగ్ ఉత్తమ మార్గం : పాల్గొన్న ప్రముఖులు**




వరంగల్, నేటిధాత్రి:
ప్రపంచ సైకిల్ దినోత్సవం సందర్భంగా వరంగల్‌లో మై భారత్ ఆధ్వర్యంలో, హనుమకొండకు చెందిన ఏజే పెడల్స్ సహకారంతో ఘనంగా సైకిల్ ర్యాలీ నిర్వహించారు. యువతలో ఆరోగ్యకరమైన జీవనశైలిపై అవగాహన పెంపొందించడం, పర్యావరణ పరిరక్షణకు సైక్లింగ్‌ను ప్రోత్సహించడం లక్ష్యంగా చేపట్టిన ఈ కార్యక్రమం విశేష స్పందనను పొందింది.
హనుమకొండలోని ఏజే పెడల్స్ కేంద్రం నుంచి ప్రారంభమైన ఈ సైకిల్ ర్యాలీ భద్రకాళి బండ్ వరకు ఉత్సాహభరితంగా సాగింది. ర్యాలీలో యువతతో పాటు వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన ఉద్యోగులు, సైక్లింగ్ ప్రేమికులు, సామాజిక కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.
ర్యాలీ ప్రారంభ సందర్భంగా మాట్లాడిన పలువురు ప్రముఖులు, నేటి ఆధునిక జీవనశైలిలో పెరుగుతున్న ఆరోగ్య సమస్యలకు సైక్లింగ్ ఒక సమర్థవంతమైన పరిష్కారమని పేర్కొన్నారు. ప్రతిరోజూ కొంత సమయం సైక్లింగ్‌కు కేటాయించడం ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం కూడా లభిస్తుందని చెప్పారు. అలాగే వాహనాల వినియోగాన్ని తగ్గించడం ద్వారా కాలుష్య నియంత్రణలో సైక్లింగ్ కీలక పాత్ర పోషిస్తుందని అభిప్రాయపడ్డారు.
ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ అనంతయ్య, పోలీస్ హెడ్ కానిస్టేబుల్ జి. జయరాజు, ట్రాఫిక్ కానిస్టేబుల్ రమేష్, ప్రముఖ సైక్లిస్ట్ బాలచందర్ తదితరులు పాల్గొని సైక్లింగ్ ప్రాముఖ్యతపై సందేశాలు అందించారు.
అలాగే ఏజే పెడల్స్ ప్రతినిధులు శ్రేయాన్స్ సురానా, జయంత్ యెలిశాల, అవినాష్ చాకిలం పాల్గొనగా, మై భారత్ తరపున భూక్య సంజీవ్ కార్యక్రమ సమన్వయ బాధ్యతలు నిర్వహించారు. ర్యాలీ మార్గమంతా పాల్గొన్నవారు సైక్లింగ్‌కు మద్దతుగా నినాదాలు చేస్తూ ప్రజల్లో అవగాహన కల్పించారు.
ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం జూన్ 3న జరుపుకునే ప్రపంచ సైకిల్ దినోత్సవం, సైకిల్ యొక్క సామాజిక, ఆర్థిక, ఆరోగ్య మరియు పర్యావరణ ప్రయోజనాలను గుర్తు చేస్తుంది. ఈ నేపథ్యంలో వరంగల్‌లో నిర్వహించిన సైకిల్ ర్యాలీ ప్రజల్లో మంచి స్పందనను రాబట్టడంతో పాటు సైక్లింగ్ సంస్కృతిని మరింత బలోపేతం చేసే దిశగా ముందడుగుగా నిలిచింది.

# తెలంగాణ అభివృద్ధి, పెట్టుబడులపై ప్రత్యేక దృష్టి

**టీఆరెస్ చీఫ్ కల్వకుంట్ల కవితతో బ్రిటిష్ డిప్యూటీ హై కమిషనర్ భేటీ**



హైదరాబాద్, నేటిధాత్రి:
తెలంగాణ రక్షణ సేన (టీఆరెస్) చీఫ్ కల్వకుంట్ల కవితతో బ్రిటిష్ డిప్యూటీ హై కమిషనర్ గారెత్ విన్ ఓవెన్ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. హైదరాబాద్‌లోని బంజారాహిల్స్ ప్రాంతంలో ఉన్న తెలంగాణ రక్షణ సేన కేంద్ర కార్యాలయంలో జరిగిన ఈ సమావేశం రాజకీయ, దౌత్య వర్గాల్లో ఆసక్తిని రేకెత్తించింది.
ఈ సమావేశానికి హైదరాబాద్ బ్రిటిష్ హైకమిషన్‌కు చెందిన పొలిటికల్ అండ్ ఎకనామిక్ అడ్వైజర్ నళిని రాఘురామన్ కూడా హాజరయ్యారు. కల్వకుంట్ల కవితకు గారెత్ విన్ ఓవెన్ శుభాకాంక్షలు తెలియజేయగా, ఇరు పక్షాలు పలు సమకాలీన అంశాలపై అభిప్రాయాలు పంచుకున్నాయి.

### భారత్-యూకే సంబంధాలపై చర్చ

సమావేశంలో ప్రధానంగా భారత్-యునైటెడ్ కింగ్‌డమ్ మధ్య కొనసాగుతున్న ద్వైపాక్షిక సంబంధాలు, వాణిజ్య, ఆర్థిక, విద్యా, సాంస్కృతిక రంగాల్లో పరస్పర సహకార అవకాశాలపై చర్చ జరిగినట్లు సమాచారం. భారత్ మరియు యూకే మధ్య పెరుగుతున్న వ్యూహాత్మక భాగస్వామ్యం, పెట్టుబడుల విస్తరణ, సాంకేతిక రంగంలో సహకారం వంటి అంశాలు కూడా ప్రస్తావనకు వచ్చినట్లు తెలిసింది. అంతర్జాతీయ వేదికలపై భారతదేశం సాధిస్తున్న పురోగతి, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి అవకాశాలు, విదేశీ పెట్టుబడులను ఆకర్షించే అంశాలపై కూడా చర్చించినట్లు సమాచారం.

### తెలంగాణ అభివృద్ధి, పెట్టుబడులపై ప్రత్యేక దృష్టి

తెలంగాణ రాష్ట్రం ఐటీ, పరిశ్రమలు, వ్యవసాయం, మౌలిక వసతుల రంగాల్లో సాధిస్తున్న ప్రగతిని కల్వకుంట్ల కవిత వివరించినట్లు తెలిసింది. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అనుకూల వాతావరణం, యువత నైపుణ్యాభివృద్ధి, మహిళా సాధికారత కార్యక్రమాలు, స్టార్టప్ ఎకోసిస్టమ్ వంటి అంశాలను కూడా ప్రస్తావించినట్లు సమాచారం.
అదే విధంగా తెలంగాణకు అంతర్జాతీయ స్థాయిలో మరింత గుర్తింపు తీసుకురావడం, విదేశీ సంస్థలతో భాగస్వామ్యాలను పెంపొందించడం ద్వారా ఉపాధి అవకాశాలను విస్తరించాల్సిన అవసరంపై కూడా చర్చ జరిగినట్లు రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి.

### దౌత్య సంబంధాల బలోపేతానికి సంకేతం

ఈ భేటీని భారత్-యూకే సంబంధాల బలోపేతానికి సంకేతంగా రాజకీయ విశ్లేషకులు అభివర్ణిస్తున్నారు. తెలంగాణకు సంబంధించిన సామాజిక, ఆర్థిక, రాజకీయ అంశాలపై అంతర్జాతీయ ప్రతినిధులు ఆసక్తి చూపడం రాష్ట్ర ప్రాధాన్యతను సూచిస్తోందని వారు పేర్కొంటున్నారు.

### టీఆరెస్ నాయకుల హాజరు

ఈ సమావేశంలో తెలంగాణ రక్షణ సేనకు చెందిన పలువురు సీనియర్ నాయకులు పాల్గొన్నారు. భేటీ అనంతరం పరస్పర కృతజ్ఞతలు తెలుపుకున్న ఇరు వర్గాలు, భవిష్యత్తులో కూడా స్నేహపూర్వక సంబంధాలు కొనసాగించాలని ఆకాంక్షించినట్లు సమాచారం.

# ప్రముఖ జర్నలిస్టు శ్రీరాం రమేష్‌కు ఎర్రబెల్లి నివాళి

**వర్ధన్నపేటలో కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి**



వర్ధన్నపేట, నేటిధాత్రి:
ఆంధ్రజ్యోతి సీనియర్ రిపోర్టర్ శ్రీరాం రమేష్ ఇటీవల గుండెపోటుతో మృతిచెందిన విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నేడు వర్ధన్నపేటలోని ఆయన నివాసానికి వెళ్లి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.
ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. శ్రీరాం రమేష్ జర్నలిజం రంగంలో నిబద్ధతతో పనిచేసి ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో విశేష సేవలందించారని కొనియాడారు. "శ్రీరాం రమేష్ మరణం మీడియా రంగానికి తీరని లోటు" అని ఎర్రబెల్లి దయాకర్ రావు పేర్కొన్నారు.

# తెలంగాణ కచ్చితంగా భూమిపుత్రుల జాగీరే

హైదరాబాద్, నేటిధాత్రి:
తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు, రాష్ట్ర ఆత్మగౌరవం, తెలంగాణ ప్రజల మనోభావాలపై అనుచిత వ్యాఖ్యలు చేయొద్దంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌కు ఘాటు హెచ్చరిక జారీ చేశారు. తెలంగాణ కచ్చితంగా ఇక్కడి భూమిపుత్రుల జాగీరేనని స్పష్టం చేసిన కేటీఆర్, తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే వ్యాఖ్యలను సహించబోమన్నారు.
బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో మీడియాతో మాట్లాడిన కేటీఆర్, పవన్ కళ్యాణ్ ఇటీవల చేసిన వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించారు. ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రిగా పవన్ కళ్యాణ్‌ను గౌరవిస్తామని, సోదరుడిగా ఇంటికి వస్తే ఆహ్వానించి హైదరాబాద్ బిర్యానీ పెట్టగలమని, కానీ తెలంగాణ సచివాలయంలో కూర్చుంటానని లేదా తెలంగాణ రాజకీయాలను శాసిస్తానని భావిస్తే ప్రజలు అంగీకరించరని స్పష్టం చేశారు.

### తెలంగాణపై ఎందుకీ వ్యతిరేకత?

"తెలంగాణ ఏర్పడినప్పుడు 11 రోజులు అన్నం తినలేదని మీరే చెప్పారు. అలాంటి వ్యక్తి ఇప్పుడు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజున సభలు నిర్వహిస్తూ తెలంగాణ భావజాలాన్ని ప్రశ్నించడం ఎందుకు?" అని కేటీఆర్ నిలదీశారు.
తెలంగాణలో జనసేన పార్టీ కొత్తగా చేసేదేముందని ప్రశ్నించిన ఆయన, దేశభక్తి గురించి తమకు పాఠాలు చెప్పాల్సిన అవసరం లేదన్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లోనూ, అంతకుముందు జరిగిన ఎన్నికల్లోనూ జనసేన పోటీ చేసిందని గుర్తుచేశారు. ఎవరైనా తెలంగాణలో పోటీ చేయవచ్చని, కానీ ఇక్కడి ప్రజల మనోభావాలను గౌరవించాల్సిన బాధ్యత ఉందన్నారు.

### "తెలంగాణ అంటే పోరాటాల చరిత్ర"

తెలంగాణ నేల పోరాటాల పునాది మీద ఏర్పడిందని కేటీఆర్ అన్నారు. నిజాం పాలనకు వ్యతిరేకంగా కమ్యూనిస్టులు పోరాడిన నేల ఇదని, తెలంగాణ ఉద్యమం వందలాది బలిదానాల ఫలితమని పేర్కొన్నారు.
"ప్రాంతీయవాదం ఉగ్రవాదంతో సమానం అని పవన్ కళ్యాణ్ అన్నారు. అయితే మద్రాసు నుంచి ఆంధ్ర రాష్ట్రం విడిపోవాలని పోరాడిన పొట్టి శ్రీరాములు ఉద్యమం కూడా ప్రాంతీయవాదమేనా?" అని ప్రశ్నించారు.

### కేసీఆర్ లేకపోతే తెలంగాణ వచ్చేదా?

తెలంగాణ సాధనలో కేసీఆర్ పాత్రను గుర్తు చేసిన కేటీఆర్, ఆయన పోరాటం, నిరాహార దీక్ష, ఉద్యమం లేకపోతే తెలంగాణ రాష్ట్రం ఏర్పడేది కాదన్నారు. తెలంగాణకు దిక్సూచి కేసీఆరేనని, రాష్ట్ర ప్రజలకు మరో నాయకుడు అవసరం లేదని వ్యాఖ్యానించారు.
పోరాటాలు, త్యాగాలు, బలిదానాలతో తెలంగాణ సాకారమైందని, రాష్ట్ర ఏర్పాటుకు వేలాది మంది యువత తమ ప్రాణాలను అర్పించారని గుర్తు చేశారు. అలాంటి తెలంగాణపై మాట్లాడేటప్పుడు ఒకటికి రెండు సార్లు ఆలోచించాలని పవన్ కళ్యాణ్‌కు సూచించారు.

### కాంగ్రెస్‌పై కూడా విమర్శలు

తెలంగాణ చరిత్రలో కాంగ్రెస్ పార్టీ పాత్రపై కూడా కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. 1956లో ఆంధ్ర, తెలంగాణలను బలవంతంగా కలిపిందీ కాంగ్రెస్సేనని, 1969 తెలంగాణ ఉద్యమంలో వందలాది మంది విద్యార్థుల ప్రాణాలు బలిగొన్నదీ కాంగ్రెస్సేనని ఆరోపించారు.
మలిదశ తెలంగాణ ఉద్యమాన్ని అణచివేసేందుకు కూడా కాంగ్రెస్ ప్రయత్నించిందని, చివరకు తప్పని పరిస్థితుల్లోనే తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించిందని వ్యాఖ్యానించారు.

### "కరోనా కంటే కాంగ్రెస్ ప్రమాదం"

ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అమలు కాని హామీలతో అధికారంలోకి వచ్చిందని కేటీఆర్ విమర్శించారు. రెండున్నరేళ్ల పాలనలో ప్రజలకు చేసిన మేలు ఏమిటో చెప్పాలని ప్రశ్నించారు.
రాష్ట్ర ప్రభుత్వం భారీగా అప్పులు చేస్తోందని ఆరోపించిన కేటీఆర్, రెండున్నరేళ్లలో లక్షల కోట్ల రూపాయల అప్పులు చేశారని అన్నారు. అప్పుల లెక్కల విషయంలో మంత్రులే వేర్వేరు గణాంకాలు చెబుతున్నారని విమర్శించారు.
కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి ఉందని, "కరోనా కంటే కాంగ్రెస్ ప్రమాదకరం" అనే భావన ప్రజల్లో పెరుగుతోందని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

### అభివృద్ధిపై సవాల్

తెలంగాణ కంటే ఎక్కువ అభివృద్ధి ఏ రాష్ట్రంలోనైనా జరిగిందని నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటానని కేటీఆర్ సవాల్ విసిరారు. కేసీఆర్ పాలనలో రాష్ట్రంలో శాంతిభద్రతలు, సంక్షేమం, అభివృద్ధి అద్భుతంగా జరిగాయని పేర్కొన్నారు.

# మద్యం విక్రయాలపై ప్రత్యేక దృష్టి

హైదరాబాద్, నేటిధాత్రి:
తెలంగాణ రాష్ట్రంలో మద్యం విక్రయాలను మరింత విస్తరించేందుకు ఎక్సైజ్ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం మార్కెట్లో అందుబాటులో ఉన్న మద్యం సీసాల పరిమాణాలకు అదనంగా కొత్త సైజులను ప్రవేశపెట్టాలని నిర్ణయించింది. ఈ మేరకు పాత నిబంధనలను సవరించి తాజా ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం రాష్ట్రంలో 90 ఎంఎల్, 180 ఎంఎల్, 375 ఎంఎల్, 750 ఎంఎల్ పరిమాణాల్లో మద్యం సీసాలు విక్రయిస్తున్నారు. వీటికి అదనంగా కొత్తగా 150 ఎంఎల్, 200 ఎంఎల్ సీసాలను కూడా అందుబాటులోకి తీసుకురానున్నారు. వినియోగదారుల అభిరుచులు, మార్కెట్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. అయితే కొత్త సైజులు ప్రవేశపెట్టినా మద్యం ధరల్లో ఎలాంటి మార్పులు ఉండబోవని ఎక్సైజ్ శాఖ స్పష్టం చేసింది. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం మద్యం మార్కెట్లో కొత్త మార్పులకు దారితీయనుందని భావిస్తున్నారు.

# ఆన్‌లైన్ బెట్టింగ్‌కు రాజ్యాంగ రక్షణ లేదు


- సుప్రీంకోర్టు కీలక తీర్పు
- బెట్టింగ్ యాప్‌ల నిషేధానికి మార్గం సుగమం



న్యూఢిల్లీ, నేటిధాత్రి:
ఆన్‌లైన్ బెట్టింగ్‌కు రాజ్యాంగ పరిరక్షణ లేదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. వివిధ క్రీడలపై ఆన్‌లైన్ బెట్టింగ్‌ను నిషేధిస్తూ తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలు తీసుకొచ్చిన చట్టాలను అత్యున్నత న్యాయస్థానం సమర్థించింది. జస్టిస్ పార్థివాలా, జస్టిస్ ఆర్. మహదేవన్‌ల ధర్మాసనం ఈ మేరకు కీలక వ్యాఖ్యలు చేసింది. ఆన్‌లైన్ గేమింగ్, బెట్టింగ్ అంశాలపై చట్టాలు రూపొందించే పూర్తి అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉందని పేర్కొంది. డబ్బులు పందెంగా పెట్టి ఆడే రమ్మీ, పోకర్ వంటి ఆటలు నైపుణ్యంతో కూడుకున్నవే అయినప్పటికీ, వాటిలో డబ్బులు పణంగా పెట్టడం జూదంగానే పరిగణించాల్సి ఉంటుందని ధర్మాసనం స్పష్టం చేసింది. యువత ఆన్‌లైన్ వ్యసనాలకు బానిసై అప్పుల పాలవడం, ఆత్మహత్యలకు పాల్పడుతున్న నేపథ్యంలో సామాజిక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఈ తీర్పు వెలువరించినట్లు సుప్రీంకోర్టు పేర్కొంది.

# పవన్‌కు గద్దర్ కుమార్తె వెన్నెల హెచ్చరిక

**"తెలంగాణ కోసం జరిగిన పోరాటాన్ని, అమరవీరుల త్యాగాలను అవమానించే హక్కు ఎవరికీ లేదు" : వెన్నెల.**



హైదరాబాద్, నేటిధాత్రి:
ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తెలంగాణపై చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా తీవ్ర దుమారం రేపుతున్న వేళ, ప్రజాగాయకుడు గద్దర్ కుమార్తె వెన్నెల తీవ్రంగా స్పందించారు. తెలంగాణ రాష్ట్రం, తెలంగాణ ఉద్యమం, అమరవీరుల త్యాగాలను కించపరిచేలా ఎవరైనా మాట్లాడితే ప్రజలు సహించరని ఆమె హెచ్చరించారు.
ఇటీవల హైదరాబాద్‌లో నిర్వహించాలనుకున్న జనసేన సమావేశానికి అనుమతి నిరాకరించడంపై స్పందించిన పవన్ కళ్యాణ్ "తెలంగాణ మీ అయ్య జాగీరా?" అంటూ చేసిన వ్యాఖ్యలు రాజకీయ వివాదానికి దారితీశాయి. ఈ వ్యాఖ్యలను తెలంగాణ కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు తీవ్రంగా ఖండిస్తూ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు.
ఈ నేపథ్యంలో వెన్నెల మాట్లాడుతూ, తెలంగాణ అనేది కోట్లాది మంది ప్రజల ఆకాంక్షల ఫలితమని, ఉద్యమంలో వేలాది మంది చేసిన త్యాగాలను ఎవరూ అవమానించరాదని అన్నారు. తెలంగాణ గౌరవాన్ని దెబ్బతీసే ప్రయత్నాలు చేస్తే ప్రజలు తగిన సమాధానం చెబుతారని హెచ్చరించారు.

### పవన్ వ్యాఖ్యలపై రాజకీయ దుమారం

తెలంగాణలో రాజకీయ కార్యక్రమాలు నిర్వహించేందుకు ఎవరికైనా హక్కు ఉందని, అయితే తెలంగాణ ప్రజల మనోభావాలను గౌరవించడం కూడా అంతే ముఖ్యమని వెన్నెల పేర్కొన్నట్లు సమాచారం. రాష్ట్ర ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా మాట్లాడటం సరికాదని ఆమె అభిప్రాయపడ్డారు.
ఇక పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలపై ఇప్పటికే పలువురు తెలంగాణ నాయకులు మండిపడుతున్నారు. తెలంగాణ ప్రజలకు, ఉద్యమానికి, సాంస్కృతిక చిహ్నాలకు అవమానం జరిగిందంటూ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు.

# ఢిల్లీ హోటల్‌లో ఘోర అగ్నిప్రమాదం



- 21 మంది సజీవ దహనం.. 20 మందికి పైగా గాయాలు
- ప్రమాద ఘటనపై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి

న్యూఢిల్లీ, నేటిధాత్రి: :
దేశ రాజధాని ఢిల్లీలో ఘోర అగ్నిప్రమాదం సంభవించి 21 మంది ప్రాణాలు కోల్పోయిన విషాద ఘటన చోటుచేసుకుంది. మరో 20 మందికి పైగా తీవ్రంగా గాయపడటంతో వారిని ఆసుపత్రులకు తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, మల్వియా నగర్‌లోని హౌజ్ రాణీ ప్రాంతంలో ఉన్న ఐదంతస్తుల భవనం బేస్‌మెంట్‌లో ఉన్న రెస్టారెంట్‌లో బుధవారం ఉదయం అగ్ని ప్రమాదం సంభవించింది. మంటలు వేగంగా వ్యాపించడంతో పలువురు లోపలే చిక్కుకుపోయారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాద సమయంలో భవనంలో 40 మందికి పైగా ఉన్నట్లు తెలుస్తోంది. వీరిలో పలువురు విదేశీయులు కూడా ఉన్నట్లు సమాచారం. ఈ ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు రూ. 2 లక్షలు, గాయపడిన వారికి రూ. 50 వేల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. ప్రమాదానికి గల కారణాలపై అధికారులు దర్యాప్తు చేపట్టారు.

Printed, Published & owned by Katta Raghavender Rao, Printed at S.V. Offset Printers, H. No. 4-6-65, S.T. Josephes High School,Kumarpalli Hanamkond, Warangal-01. Telangana State. & Published from, H.No.4-6-65, Opp. S.T. Josephes High School,kumarpalli, Hanamkonda, Warangal -506001. Telangana State.
Editor : Katta Raghavender Rao, RNI No. APTEL / 2005/15537. E-mail : netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999